


## అవసరానికి మించి యూరియా వాడొద్దు

**రైతులకు వ్యవసాయ శాఖ సూచన**


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 08, జనవరి 2026 | 16 పేజీలు





# దారితప్పుతున్న.. కాషాయ కమిటీలు

**జిల్లా గ్రామీణ కమిటీ నియామకాల్లో పక్షపాతం..**

**సీనియర్లకు కాషాయం వాదులకు పార్టీలో దక్కని గౌరవం..**

**గ్రామాల నుంచి జిల్లా స్థాయి కార్యవర్గం వరకు అదే తంతు..**

**ఒకరిద్దరి ఏకపక్ష నిర్ణయాలతో పార్టీకి జరుగుతున్న నష్టం..**

**ఇలాగే కొనసాగితే రానున్న కార్పోరేషన్ పీఠం అల్లంత దూరమే..**

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :** అంగట్లోన అన్ని ఉన్ననూ అల్లుని నోట్లో శని ఉన్నట్టుగా మారింది వరంగల్ జిల్లా బీజేపీ నేతల పరిస్థితి. కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చినా ఇంకనూ తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో జిల్లాల్లో కమిటీలు అసంపూర్తిగానే కనిపిస్తున్నాయి. కాషాయంపై జనాదరణ మెండుగా ఉన్న జనాల్లో నిలబెట్టుకునే నేతలే కరువైనట్టుగా ఉన్నాయి. వరంగల్ జిల్లాను పరిగణలోకి తీసుకుంటే కమిటీల విషయంలో కాషాయం విధానాలు గాడి తప్పినట్టుగానే కనిపిస్తున్నాయి. ఆరుపదులుగా ఉమ్మడి వరంగల్ నియోజకవర్గాల పరిస్థితులను గమనిస్తే వరంగల్ మేయర్ తో పాటు ఎమ్మెల్యేలు గెలిచిన పరిస్థితులు ఉన్నాయని చరిత్ర చెబుతోంది.

రోజు రోజు అభివృద్ధి చెందాల్సిన పార్టీ ఏడాదికో తీరు చిన్నాభిన్నం అవుతూనే ఉంది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుంచి తెలంగాణ ఏర్పడిన పుష్కరకాలంలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నేతల విధానంలోనే లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. అధ్యక్షులు మారినా




# కమలంలో కదలిక.. వచ్చేనా..?

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 7:

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో విజయదుందుబి మోగిస్తున్న భారతీయ జనతా పార్టీ పరిస్థితి తెలంగాణలో మరి అధ్వానంగా తయారైంది. సార్వత్రిక ఎన్నికల్లో 8 ఎంపీ స్థానాలు గెలిచి సత్తా చాటిన ఆపార్టీ పంచాయితీ ఎన్నికల్లో మాత్రం బోక్కబోర్ల పడింది. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బిజెపి పార్టీ పరిస్థితి దారుణంగా తయారైంది. ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో పార్టీ పరువు కాస్త

**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అంపశయ్యపై బిజెపి**

**పంచాయతీ ఎన్నికల్లో బోక్కబోర్లపడ్డ వైనం**

**248 గ్రామపంచాయతీల్లో 6 పంచాయితీల్లో మాత్రమే గెలుపు**

**పురపోరులోనైన కోలుకునేనా..**

**సోషల్‌మీడియాకే పరిమితం అవుతున్న నేతలు**

**సమస్యల వలయంలో చిక్కుకున్న పార్టీని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఒడ్డుకు చేర్చేనా...?**

**నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్న బిజెపి స్టేట్ ప్రెసిడెంట్ రాంచందర్‌రావు**




## బడికి దూరంగా ఒక్క పిల్లవాడు కూడా ఉండకూడదు

**టెక్స్టైల్ పార్క్ కార్మికుల పిల్లలపై జిల్లా విద్యాశాఖ కఠిన చర్యలు**

గీసుగొండ ప్రభాతవార్త

గీసుకొండ మండలంలోని టెక్స్టైల్ పార్క్‌లో నివసిస్తున్న కార్మికుల పిల్లలు బడికి దూరంగా ఉండటాన్ని జిల్లా విద్యాశాఖ సీరియస్‌గా

## హజరత్ మాషూక్‌ఎరబ్బాని 470వ దర్గా ఉత్సవాలు

వరంగల్ సిటి జనవరి7 ప్రభాతవార్త

వరంగల్ నగరంలో ఈ నెల 11,12,13 తేదీల్లో కరీమాబాద్ ప్రాంతంలో హజరత్ మాషూక్‌ఎరబ్బాని 470వ దర్గా ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి నవీద్ బాబా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాషూక్‌ఎరబ్బాని దర్గాలో ఉత్సవాల గోడపత్రికను







## బాల్య వివాహానికి సహకరించిన అందరు శిక్షార్హులే

మహబూబాబాద్ టౌన్, జనవరి7, ప్రభాతవార్త:

బాల్య వివాహానికి సహకరించిన ప్రతి ఒక్కరు శిక్షార్హులేనని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.రాజకృష్ణ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఈదులపూసపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్య వివాహ నిషేద చట్టం-2006

## దారి తప్పుతున్న కాషాయం కమిటీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

నేతలు మారినా బిజెపికి విజయ అవకాశాలు తక్కువగానే తీసుకొచ్చినట్టుగా అర్థం అవుతుంది. వరంగల్ జిల్లాలో తాజాగా జరిగిన పరిణామాలను పరిశీలిస్తే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అదే విధానం ఉందన్నదీ జగమెరిగిన సత్యం. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో బిజెపి ఊపు కనిపించినా ఫలితాలు చేజిక్కించు కోవడంలో పూర్తిగా విఫలమైందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో సైతం నేతల మధ్య సైయోధ్య లేకపోవడంతోనే ఓటమి పాలయిందని పార్టీ శ్రేణులు ఒప్పుకుంటున్నారు. పార్టీలో సీనియర్ కార్యకర్తలు, జూనియర్ కార్యకర్తలు ఎవరో ప్రక్షాళన లేకుండానే పదవులు కట్టబెట్టడం పార్టీ ఓటమి కారణమని ఒప్పుకుంటున్నారు. సీనియర్ కార్యకర్తలను నాయకులను పక్కనపెట్టి వలస వచ్చిన కార్యకర్తలకు అనన్యలకు పదవులు ఇవ్వడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ సంక్షేమ పథకాలను, ప్రజా సమస్యలపై పోరాటాలు జనాల్లోకి తీసుకెల్లడంలో జిల్లా నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకుల లోపమేనని అంటున్నారు. అరకొర కార్యక్రమాలతో పేపర్ ప్రకటనలకే పరిమితమైతే ఫలితాలు ఇలాగే ఉంటాయని వాపోతున్నారు. పార్టీ విధానాలను పక్కనపెట్టి ఒకరిద్దరి వ్యక్తిగత నిర్ణయాలతో ముందుకెళ్తే పార్టీ ఎలా బలపడుతుందని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సీనియారిటీ ప్రకారం, కమ్యూనిటీ ప్రకారం కార్యకర్తలను నేతలను పరిగణలోకి తీసుకొని పార్టీలో సముచిత గౌరవం కల్పించినప్పుడే పార్టీ బలపడడమే కాకుండా ముందుకెళ్తుందని సూచిస్తున్నారు. లేని పక్షంలో మరో నాలుగు నెలల్లో రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో గ్రేటర్ వరంగల్ మేయర్ పీఠం అందని ద్రాక్షగానే మిగులుతుందని హెచ్చరిస్తున్నారు. పార్టీ నిర్ణయాలను పరిగణలోకి తీసుకొని సముచిత గౌరవాలను కల్పిస్తేనే పార్టీకి పురోగతి సాధ్యమని అభిమానులు మేధావులు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కమలంలో కదలిక వచ్చేనా....?

**(మొదటి పేజీ తరువాయి..)**

రోడ్డుపాలైంది. జిల్లాలోని 248 పంచాయితీలకు జరిగిన ఎన్నికల్లో ఆపార్టీ బలపర్చిన అభ్యర్థులు కేవలం 6 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. పల్లెపోరులో బిజెపి కంటే ఎక్కువ సంఖ్యలో స్వతంత్రులు గెలుపొందడం గమనార్హం. పంచాయితీ ఎన్నికల్లో ఘోర ఓటమితో పాటు అంతర్గత పోరుతో చతికిలపడుతున్న పార్టీకి చికిత్స అందించేందుకు రాష్ట్ర అధిష్టానం రంగంలోకి దిగింది. రానున్న మునిసిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటేలా పార్టీలో జవసత్వాలు నింపేలా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్‌రావు నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నారు.

**. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6చోట్ల మాత్రమే బిజెపి బలపర్చిన అభ్యర్థుల గెలుపు**

ఇటీవల జిల్లాలో నిర్వహించిన పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘోరంగా విఫలం అయ్యింది. 248 గ్రామపంచాయితీల్లో కేవలం 6 స్థానాల్లో మాత్రమే బిజెపి బలపర్చిన అభ్యర్థులు గెలుపొందారు. ఎన్నికల్లో ఆపార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు సంగతి అటుంచితే ఎన్నికల్లో బిజెపి బలపర్చేందుకు చాలా చోట్ల అభ్యర్థులే దొరకని పరిస్థితి ఎదురైంది. పంచాయితీ ఎన్నికల్లో కేవలం 7శాతం ఓట్లను మాత్రమే బిజెపి బలపర్చిన అభ్యర్థులు పొందగలిగారు. జిల్లాలోని భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల్లో మంథినితో పోలిస్తే భూపాలపల్లి నియోజకవర్గంలోనే బిజెపి పరిస్థితి కాస్త ఆశాజనకంగా ఉంది. భూపాలపల్లి నియోజవర్గంలోని జిల్లా పరిధిలోని 157 పంచాయితీల్లో 5చోట్ల మాత్రమే ఆపార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలుపొందారు. గోరికొత్తపల్లి, రేగొండ, మొగుళ్లపల్లి, టేకుమట్ల చిట్యాల మండలాల్లో ఒక్కరు చోప్పున గెలువగా గణపురం, భూపాలపల్లి మండలాల్లో ఖాతా తెరిచిన పరిస్థితి లేదు. మంథిని నియోజకవర్గంలో ఆపార్టీ పరిస్థితి మరి దారుణంగా ఉంది. 91 గ్రామపంచాయితీల్లో ఒక్కటంటే ఒక్కచోట ఆపార్టీ బలపర్చిన అభ్యర్థి కాటారం మండలంలో గెలుపొందారు. మహాముత్తారం, మల్హార్‌రావు, పలిమెల, మహాదేవ్ పూర్ మండలాల్లో ఖాతానే తెరవలేదు.

**. వర్గపోరు, సోషల్‌మీడియాకే పరిమితం అవుతున్న లీడర్స్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బిజెపి పార్టీ తీవ్ర సంక్షోభంను ఎదుర్కోంటుంది. జిల్లాలోని నేతల మధ్య సఖ్యత లేకపోవడం వంటి కారణాలు పార్టీని పాతాళంలోకి నెట్టివేస్తున్నాయి. ముఖ్యంగా భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ చందుపట్ల కీర్తిరెడ్డి నియోజకవర్గంకు చుట్టపుచూపుగా వస్తుండటంతో క్యాడర్‌ను పట్టించుకునే వారేలేక క్యాడర్ పక్కదారులు వెతుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి ఇప్పటివరకు బిజెపి జిల్లాలో ఇప్పటివరకు ఒక్క నిరసన కార్యక్రమం చేపట్టింది లేదు. జిల్లా అధ్యక్షుడు నిశిధర్‌రెడ్డి కుడా క్యాడర్‌కు చిక్కడంలేదనే విమర్శలు సైతం ఉన్నాయి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ భూపాలపల్లి నియోజకవర్గంలో వెనుకబడిపోవడంకు కీర్తిరెడ్డి, నిశిధర్‌రెడ్డిల నిర్లక్ష్యమే అనే విమర్శలు సైతం ఉన్నాయి. మంథిని నియోజకవర్గం పరిధిలో చల్లా నారాయణరెడ్డి, చందుపట్ల సునీల్‌రెడ్డిల మధ్య ఉన్న తీవ్రమైన వర్గపోరుతో కార్యకర్తలు నలిగిపోతున్నారు. మినిస్టర్ శ్రీధర్‌బాబు బలంగా ఉన్న చోట్ల ఐక్యంగా ఉండి పోరాడాల్సిన నేతలు వ్యక్తిగత చరిష్మాకే ప్రాధాన్యం ఇస్తుండటంతో కార్యకర్తలను పట్టించుకునే నాధుడే కరువు అయ్యాడు. పంచాయితీ ఎన్నికలకు ముందు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఆర్థికంగా బలంగా ఉన్న అభ్యర్థులను బరిలో నిలిపితే ఫలితం వేరేలా ఉండేదని క్యాడర్ అభిప్రాయపడుతున్నారు. దీనికి తోడు నేతలు సోషల్‌మీడియాకే పరిమితం కావడం వంటి కారణాలు కుడా పంచాయితీ ఎన్నికల్లో పార్టీ పరాభవంకు కారణాలుగా చెబుతున్నారు.

**. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పరిస్థితి చక్కదిద్దేనా...**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిస్తేజంగా మారిన బిజెపి పరిస్థితిని చక్కదిద్దేందుకు రాష్ట్ర నాయకత్వం రంగంలోకి దిగుతుంది. రానున్న మునిసిపాలిటీ ఎన్నికల్లో ఆపార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు రావు నేడు భూపాలపల్లి జిల్లాలో పర్యటిస్తున్నారు. భూపాలపల్లి పట్టణంలో నిర్వహించే సభలో ఆయన పాల్గొని మాట్లాడనున్నారు. భూపాలపల్లి మునిసిపాలిటీ ఎన్నికల్లో గెలుపుఓటములను నిర్ణయించే స్థాయిలో సింగరేణి కార్మికుల కుటుంబాలు ఉండటంతో వారిని ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన ప్రసంగించనున్నట్లు సమాచారం. మరోవైపు పార్టీలో జరుగుతున్న అంతర్గత పోరును చక్కదిద్దేందుకు ఆయన ప్రముఖ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. లీడర్స్, క్యాడర్స్ మధ్య గ్యాప్‌ను సరిచేసేందుకే రాంచందర్‌రావు జిల్లా పర్యటనకు వస్తున్నట్లు సమాచారం. మరి జిల్లాకు మొదటిసారి వస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అధికార కాంగ్రెస్ పార్టీపై పోరుకు శ్రేణులను సంసిద్ధం చేస్తారో.. లేక మొక్కుబడిగా పర్యటన ముగిస్తారో చూడాలి.

## హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 7, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించినట్లుగా హమాలీలకు వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆల్ హమాలిసంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. బుధవారం హమాలీ కార్మికుల అడ్డాల వద్ద మిల్లుల ప్రాంతాలలో వ్యవసాయ మార్కెట్ కూలీల వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు ఏడు లక్షల మంది హామాలీలు వివిధ సంస్థలలో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి మండలంలో హమాలీలకు ప్రత్యేక కాలనీలు ఏర్పాటు చేసి ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను తక్షణమే అమలు చేయాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకన్న, మహేందర్, రవి, లక్ష్మణ్, నవీన్, సేవియా, వెంకట నారాయణ, గణేష్, రాజు, శ్రీరామ్, బిచ్చు, నరేష్, వినోద్, శ్రీనివాస్, లాలు, చందు, లింగ, రాజేష్, సారయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.




## రైతు మేళాలో జిల్లా రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతుల అభివృద్ధి లక్ష్యంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాజమాన్య నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతు మేళా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రైతు మేళా జనవరి 9 న అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే ఆధునిక వ్యవసాయ యంత్రాలు, వివిధ పంటల్లో మెరుగైన సాగు పద్ధతులు, సహజ వ్యవసాయం, శాస్త్రీయ పద్ధతులతో ముళ్ళిముడి సాగు వంటి అంశాలపై నిపుణులచే అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను స్వీకరించి, ఖర్చులు తగ్గించి అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఈ రైతు మేళా ద్వారా రైతులకు అవసరమైన సమగ్ర సమాచారం ఒకే వేదికపై అందుబాటులోకి వస్తుందని చెప్పారు. కావున జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతు మేళాలో రైతులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులుపెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

## జనవరి 18న ఖమ్మం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

**సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 7:**



ఈనెల జనవరి18న ఖమ్మం పట్టణంలో నిర్వహించ తలపెట్టిన సిపిఐ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. బుధవారం జూలూరుపాడు మండల కేంద్రానికి చేరుకున్న సిపిఐ ప్రచార జాతకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుండటంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. దేశాన్ని దోచుకుంటున్న ఆదానీ, అంబానీలతో పాటు కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను సమీకరించి పోరాటాల్లో సిపిఐ పార్టీ అగ్ర భాగాన నిలిచిందని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో 5 లక్షల మందితో జరిగే బహిరంగ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు, సారెడ్డి పుల్లారెడ్డి, రేసు ఎల్లయ్య, మున్నా లక్ష్మి కుమారి, వేల్పుల మల్లికార్జున్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ స్నేహపూర్వక గ్రామపంచాయతీగా బచ్చన్నపేట

బచ్చన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త :

అన్ని రంగాల్లో భాగస్వాములౌతున్న మహిళలకు మరింత తోడ్పాటు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని, ఇందులో భాగంగా మహిళా స్నేహపూర్వక పంచాయతీల (ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ) పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేసేందుకు సిద్ధమయ్యాయి. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలో జిల్లాకు ఒకటి చొప్పున 8పంచాయతీలను ఎంపిక చేశారు. అందులో జనగామ జిల్లా నుంచి కుప్పంమండలంలోని బచ్చన్నపేట పంచాయతీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంకింద అభివృద్ధి పనులకు కేంద్రం ప్రత్యేకంగా నిధులందించే అవకాశం ఉంది. మహిళల ఆర్థిక పరిస్థితులు




మెరుగుపడేలా వారి భాగస్వామ్యంతో పంచాయతీల్లో మౌలిక సదుపాయాలు సమకూరుస్తారు. మహిళలకు విద్య, వైద్యం, స్వయంఉపాధి వంటి పథకాల అమలుకు పెద్దపీట వేస్తారు. ఇళ్ళ నుంచి విధిగా చెత్తసేకరణ, ఘనవ్యర్థాల నిర్వహణకు ప్రాముఖ్యం ఉంటుంది. బాల్య వివాహాలు, శిశుమరణాల నియంత్రణకు చర్యలు చేపడతారు. వ్యసనాలు లేని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతారు. ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీగా ఎంపికైన గ్రామ పంచాయతీలో 14మంది వార్డుసభ్యులుండగా వారిలో 8మంది మహిళలు ఉన్నారు. సర్పంచ్‌గా అల్వాల నర్సింగరావు వ్యవహరిస్తున్నారు.

***– మహిళా స్నేహపూర్వక జీపీగా ఎంపికపట్ల సంతోషంగా ఉంది..: అల్వాల నర్సింగరావు(సర్పంచ్ బచ్చన్నపేట)***

మహిళ స్నేహపూర్వక గ్రామపంచాయతిగా బచ్చన్నపేట గ్రామపంచాయతి ఎంపికైనందున చాలా సంతోషంగా ఉంది, ఎనిమిది మంది వార్డు మెంబర్లు మహిళలు ఉన్నారు. మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తా.

## లూబి కంపెనీ మెకానిక్ మీట్ లో పాల్గొన్న మోటర్ మెకానిక్‌లు



బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 7.

బయ్యారం మండలానికి చెందిన మోటర్ మెకానికులు కీర్తి ఉదయ్ ఆధ్వర్యంలో బయ్యారం మెకానిక్ లు లూబీ కంపెనీ నిర్వహించిన మెకానిక్ సమ్మేళనంలో లూబి కంపెనీకి చెందిన చలపతి,రాజేందర్,రమేష్ నిర్వహణలో లూబి మోటార్ల కంపెనీ డీలర్లు రవికుమార్ అదేవిధంగా భరత్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేసినందుకు మహబూబాబాద్ జిల్లా మోటార్ మెకానిక్ సోదరులందరికీ భరత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపినట్లు కీర్తి ఉదయ్ తెలిపారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి.

..మొగుళ్లపల్లి, జనవరి 7, ప్రభాత వార్త:




మండలంలోని పీడిసిల్ల గ్రామపంచాయతీ కార్యాలయల వద్ద మహిళలకు బతుకమ్మ చీరలను బుధవారం నైనకంటి మమత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి మహిళలందరికీ దసరా పండుగ సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టి తెలంగాణ రాష్ట్ర అతి పెద్ద పండుగ దసరాకు అందించేది అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ చీరల కార్యక్రమం చేపట్టడం జరిగిందని మహిళలందరూ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలను అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిసిల్ల గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కట్కూరి ఐలయ్య,కోతుల నాగరాజు,కుసుంబ సుధా, వంగ విజయ, నైనకంటి సుధాకర్ రెడ్డి, కొండ్రశోభ, దాస్యపు శ్రీనివాస్, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు సుమలత సిఎ కట్ల కుమారస్వామి మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి మహిళలు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించాలి.

మొగుళ్లపల్లి, జనవరి 7, ప్రభాత వార్త:



వార్త : గ్రంధాలయాల్లో సమయపాలన పాటించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయాని ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ పాఠకులకు అందుబాటులో ఉండాలని రిజిస్టర్ మైంటైన్ చేయాలన్నారు. గ్రంథాలయం అనేది చాలా విలువైనదని, రోజు గ్రంథాలయాలకు వచ్చే అలవాటు చాలా మందికి ఉంటుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అన్నారు. అనంతరం గ్రంధా పాలకురాలు రాణి చైర్మన్ను శాలువాతో సన్మానించారు.

## ఎంపిడివోను కలిసిన వేములపల్లి సర్పంచ్.

.మొగుళ్లపల్లి, జనవరి 7, ప్రభాత వార్త:



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం వేములపల్లి గ్రామ సర్పంచ్ అరెల్లి రమేష్, ఎంపీడీవో గోడిశాల సురేందర్ గౌడ్ న్ను కలిశారు. మెమొంటో అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేములపల్లి గ్రామ అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు.

## మహిళా సంఘానికి గ్యాస్ సిలిండర్ పంపిణీ.



చిట్యాల, జనవరి 7 ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట చేస్తున్న మహిళా సంఘానికి ఎంఈఓ కోడెపాక రఘుపతి గ్యాస్ సిలిండర్, గ్యాస్ పొయ్యిని బుధవారం పంపిణీ చేశారు. గత కొంతకాలంగా ఇక్కడ వంట చెరుకుతో మధ్యాహ్న భోజనాన్ని వండేవారు. మంజూరైన గ్యాస్ సిలిండర్, గ్యాస్ పొయ్యిని ఎంఈఓ రఘుపతి మహిళా గ్రూపు సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, ఉపాధ్యాయులు సదయ్య, రాజమోళి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగాల కుదింపు ప్రక్రియను నిలిపివేయాలి..

భూపాలపల్లి, జనవరి 07, ప్రభాతవార్త

సింగరేణి లో పెండింగ్ లో ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏమి మాట్లాడక ఏం సమాధానం ఇవ్వలేకపోయిందనీ ఏఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థల్లో గత కొన్ని దశాబ్దాల నుండి 1996లో లక్ష ఇరవై వేల ఉద్యోగాలు ఉంటే ఇప్పుడున్న పరిస్థితి 2026 లో 36 వేలకు కుదించడం జరిగిందనీ, 80 వేల మంది కార్మికుల జీవితాలను వీధిన పడ్డాయని, వారికి పెన్షన్ మరియు వైద్య సదుపాయాలు అందడం లేదన్నారు. వేలాది మందికి తమ పేర్లను మార్చుకునే అవకాశం కల్పించడంలో యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని ఎన్నోసార్లు ఉద్యోగుల తొలగింపు సమస్యను యజమాన్యం దృష్టికి తీసుకొచ్చినప్పటికీ దాటవేత ధోరణి అవలంబిస్తూ ఎప్పటికప్పుడు విష యాలనుపక్కదారి పట్టిస్తుందని ఆరోపించారు. తండ్రి ఉద్యోగాలు రాక ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించక కుటుంబాల పోషణ గడవక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగాల కుదింపుప్రక్రియ పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పరిష్కరించలేకపోయిందనీ, ఎన్నికలకు ముందుకాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల సమస్యను పరిష్కరిస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు పరిష్కరించలేకపోయిందనీ అన్నారు. బాధిత కుటుంబాలు శాంతియుతంగా సింగరేణి వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తూ సింగరేణి ఏరియా ల అధికారులకు, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు, సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాల నాయకులకు మారుపేర్ల సమస్య పరిష్కరించాలనిఆందోళనలు చేపట్టిన ప్రయోజనం లేకపోవడంతో తండ్రి ఉద్యోగాలు రావని మనస్థాపానికి గురై ఇద్దరు యువకులు చనిపోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం మానవత్వ కోణంలో ఆలోచించి ఉద్యోగాల తొలగింపు వలన బాధిత కుటుంబాలను ఆత్మహత్యల నుండి కాపాడాలని శంకర్ కోరారు.

## నేరాలు-దారుణాలు

## అభివృద్ధిపనులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తిచేయాలి - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్






జనగామటౌన్, జనవరి 7 ప్రభాతవార్త :

జనగామ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన లేబర్ ఆఫీస్ భవన నిర్మాణం, బతుకమ్మ కుంట తుది అభివృద్ధి పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా లేబర్ ఆఫీస్ భవన నిర్మాణ పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను ఆయన సమగ్రంగా సమీక్షించారు. మిగిలిన పనులను నిర్దేశిత గడువులో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే జనగామ మున్సిపాలిటీ పరిధిలోని బతుకమ్మకుంట అభివృద్ధి పనుల తుదిదశను పరిశీలించి, పరిసరాల సుందరీకరణ, ప్రజలకు అనుకూలమైన సౌకర్యాల కల్పనపై సూచనలు చేశారు. అభివృద్ధి పనులు ప్రజల వినియోగానికి అనువుగా, దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా ఉండాలని తెలిపారు. ప్రజలకోసం చేపట్టే మౌళిక వసతుల పనులు నాణ్యతతో పాటు సమయపాలనతో పూర్తి కావాలని, ఎలాంటి లోపాలు లేకుండా, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్, లేబర్ ఆఫీసర్, మున్సిపల్ శాఖ డీఈ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామపంచాయతీకి ఎంపికైన సర్పంచ్ నర్సింగరావు

బచ్చన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త :



మోడల్ ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ్ పంచాయితీపై రెండురోజుల జాతీయ వర్క్‌షాప్ కోసం మహారాష్ట్రలోని పూణే శిక్షణకు బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు ఎంపికయ్యారు. రాష్ట్రం నుండి 8మంది సర్పంచులు మాత్రమే ఈ శిక్షణకు అర్హులు కాగా, వారిలో బచ్చన్నపేట గ్రామసర్పంచ్ అల్వాల నర్సింగరావు స్థానం దక్కించుకోవడం గొప్ప విషయం. బచ్చన్నపేట సర్పంచ్‌కి ఇది అరుదైన గౌరవం అని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో తనపేరు వచ్చినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని, ఈ అవకాశం దక్కడానికి ముఖ్యంగా గ్రామంలో ఉన్న ప్రజల ఓటువేసి గెలిపించడమే ప్రాధాన్యమైన ముఖ్యమైన విషయమని, అలాగే ఈ సర్పంచ్ పదవికి అవకాశం ఇచ్చిన కొమ్మూరి ప్రతాపరెడ్డి, కొమ్మూరీ ప్రశాంత్ రెడ్డిలకు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు సర్పంచ్ అల్వాల నర్సింగరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డుభద్రత మాసోత్సవాల్లో భాగంగా ఓవర్‌స్పీడ్‌పై స్పెషల్‌డ్రైవ్

రఘునాథపల్లి, జనవరి 7 ప్రభాతవార్త :



రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం రఘునాథపల్లి టోల్గేట్ దగ్గర, ఓవర్ స్పీడ్‌పై స్పెషల్ డ్రైవ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాహనదారులకు పరిమితిని మించి వేగంతో వెళ్లకూడదని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎంవిఐ మహేష్ గౌడ్, కానిస్టేబుల్ వెంకటేష్, హోంగార్డ్స్ శ్రీను, రణధీర్, సాంబమూర్తి పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పీఆర్టీయు సంఘం పనిచేస్తుంది

**-పిఆర్‌టీయు టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ**

మహాముత్తారం, జనవరి 7, ప్రభాతవార్త

పిఆర్‌టీయు టీఎస్ మహాముత్తారం మండల శాఖచే-2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మహాముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక తహసీల్దార్ దండు శ్రీనివాస్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి నిశాంత్, మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు భూక్య రవి నాయక్, ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్‌లు మాట్లాడుతూ..ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పిఆర్టియు సంఘం పనిచేస్తుందని ఉపాధ్యాయులకు త్వరలోనే పెండింగ్ డీఏలు పిఆర్సి అందేలా సంఘం ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అతిపెద్ద



సంఘంగా పేరు ప్రఖ్యాతి గడించిన పీఆర్‌టీయు సంఘం ఎల్లవేళలా ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. అంతకుముందు ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరిక సాంబశివరావు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. క్యాలెండర్ ఆకర్షణీయంగా రంగులమయంగా ఉన్న క్యాలెండర్‌లో ఆప్షనల్ హాలిడేస్ జనరల్ హాలిడేస్ వివిధ పండుగల గురించి పూర్తిగా ఇవ్వడం జరిగిందని అతిథులు దండు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు మహాముత్తారం కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సురేందర్, పిఆర్టియు సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి రాజేంద్రప్రసాద్, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి, ఎస్.చంద్రకళ, హనుమంతు, మంజుల, జయమధుకర్, ప్రకాష్, పాపయ్య, సంపత్, రాజశేఖర్, మల్లారెడ్డి, రామకృష్ణ, చైతన్య, షరీఫ్, రాజబాపు, రమేష్, వెన్నెల, కవిత, రజిత, రోజా, కవిత, బాపు, శ్రీనివాస్, బాలాజీ, వెంకటనారాయణ, నెహ్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

**-మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి**

మహాముత్తారం, జనవరి 7, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రంలో స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీడీవో నిశాంత్ అధ్యక్షతన తహశీల్దార్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరిస్తూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. ఎంఈఓ మందల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..సీఎం క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, సీఎం క్రీడా పోటీలు గ్రామస్థాయిలో ఈనెల 17 తేదీ నుండి 22వరకు మండల స్థాయిలో ఈనెల 28 నుండి 31 తేదీ వరకు నియోజవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10 నుండి 14వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 19 నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలో జరిగే ఈ సీఎం క్రీడా పోటీలకు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో బాలబాలికలు, పురుషులకు, స్త్రీల కు ఖోఖో కబడ్డీ వాలీబాల్ అథ్లెటిక్ విభాగంలో పోటీలు నిర్వచించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలలో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా గ్రామస్థాయి వరకు ప్రజలకు సమాచారం చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు, క్రీడాభిరుచి కలిగిన యువతి, యువకులకు, క్రీడాభిమానులకు గ్రామస్థాయి అధికారులు అవగాహన కల్పించి ఆన్‌లైన్‌లో అధిక సంఖ్యలో నమోదు చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగుపల్లి మహాముత్తారం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, సురేందర్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ చైతన్య, ఆశ్రమ హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, ఎంపీవో పాల్గొన్నారు. పూర్తి వివరాలకు ఎంపీడీవో మహాముత్తారంని సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

**-ఆర్థిక సహాయం అందజేత**

మల్హర్‌రావు, డిసెంబర్ 7, ప్రభాతవార్త



మల్హర్‌రావు మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మందరపు పోశయ్య కుటుంబానికి బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్, నూతన సర్పంచ్ అజ్మీరా సారక్క, వార్డు సభ్యులతో కలిసి బుధవారం పరమర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. అదేవిధంగా పార్టీ అన్నివిధాలుగా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు రాజేందర్, వార్డు సభ్యులు కొత్తపల్లి తిరుమల-రణధీవ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీర శంకర్, యూత్ అధ్యక్షులు అడ్వాల రాజు, నాయకులు బానోతు సమ్మయ్య, ఇప్ప కృష్ణకర్, అజ్మీరా రాజు, అడ్వాల మల్లయ్య, అజ్మీర రామ్ చరణ్, కూన రవి, గంట నాగేష్, పెరుమల లింగయ్య, మంద్రపు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీ వ్యవసాయ పనిముట్లు పంపిణీ

**-పాల్గొన్న సర్పంచ్ అజ్మీర సమ్మక్క**

మల్హర్‌రావు, డిసెంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని అడ్వాలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం పీఎంకెఎస్‌వై పథకం కింద 75% సబ్సిడీ తో రైతులకు వ్యవసాయ పనిముట్లు అయినా ఛార్జింగ్ స్ప్రే పంపులు, తైవాన్ స్ప్రే పంపులు, పరదాలు, విద్యుత్ మోటార్‌లు, కల్టివేటర్ పనిముట్లను గ్రామ సర్పంచ్ అజ్మీర సమ్మక్క ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్, టెక్నికల్ అసిస్టెన్స్ రేగా శేఖర్, ఉప సర్పంచ్ బానోతు రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీర శంకర్, యూత్ అధ్యక్షులు అడ్వాల రాజు, నాయకులు బానోతు సమ్మయ్య, ఇప్ప కృష్ణకర్, అజ్మీరా రాజు, రాం నాయక్, శ్రీను, సమ్మయ్య, తిరుపతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


## అధైర్యపడవద్దు పార్టీ అండగా ఉంటుంది

**-తాజా మాజీ సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య**

**-మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు**

మల్హర్‌రావు, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని ఆడవాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల మరణించిన మందారపు పోచయ్య దశదినకర్మ బుధవారం జరగగా కార్యక్రమంలో తాజా మాజీ సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహర్‌రావు, పెద్దతూండ్ల గ్రామ సర్పంచ్ బండారి నర్సింగం రావులు పాల్గొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించే ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడవద్దని పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అడవాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాజు నాయక్, సీనియర్ నాయకులు అడువాల శ్రీనివాస్, అడువాల మహేష్, ఆడవాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు అజ్మీర దల్‌సింగ్, వార్డ్ మెంబర్ గంట వెంకటేష్, జంగ పోశయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పల్లె దావఖానను సందర్శించిన జిల్లా వైద్యాధికారి

మల్హర్‌రావు, డిసెంబర్ 7, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఆన్సాన్‌పల్లి పల్లె దవాఖానను జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం. మధుసూదన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ..సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. స్టేట్, ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం ఇమ్యూనిజేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.సందీప్, డిడిఎం మధుబాబు, పల్లె దవాఖాన డాక్టర్ కె.ప్రత్యూష, ఏఎన్ఎం, ఆశాలు వర్కర్లు పాల్గొన్నారు.

## ముగిసిన భూసేకరణ గ్రామ సభ..

**-చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి రైతుల ఆమోదం**

**-దామెరకుంట క్లస్టర్ పరిధిలో 34.22ఎకరాల భూసేకరణపై చర్చ**

కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా ఆదివారంపేట సిస్టర్న్ నుండి డిస్ట్రిబ్యూటరీ కాలువలు, మైనర్ కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై బుధవారం దామెరకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం నిర్వహించారు. ఈ సభలో భూసేకరణ వివరాలు దామెరకుంట క్లస్టర్ పరిధిలోని నాలుగు గ్రామాల్లో మొత్తం 34.22 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించారు. అందులో గ్రామాల వారీగా విరాలుగా దామెరకుంట 6.02 ఎకరాలు, మల్లారం 17.15ఎకరాలు, గూడూరు 6.01 ఎకరాలు, జాదరావుపేట 5.04ఎకరాలుగా నిర్ధారించారు. కాలువల నిర్మాణం వల్ల భూములు కోల్పోతున్న నాలుగు గ్రామాల రైతులు ఈ సభకు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ప్రాముఖ్యతను, రైతులకు అందే పరిహారం, ఇతర ప్రయోజనాల గురించి అధికారులు వారికి వివరించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించే లక్ష్యంతో చేపడుతున్న ఈ కాలువల పనులకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు నిర్ణయించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమేష్, తహశీల్దార్ ఎ.నాగరాజు, ఎస్సై ఏకుల శ్రీనివాస్, గిర్దావర్ వెంకన్న, సర్వేయర్ వినయ్, సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట అభివృద్ధికి అలుపెరుగని కృషి చేశా

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



నర్సంపేట,జనవరి 7,ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేశానని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ 30 వార్డుల బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీని కెసిఆర్ పాలనాలో నేను శాసనసభ్యుడిగా అభివృద్ధి చేశానన్నారు. నర్సంపేట మున్సిపాలిటిని మెడికల్ కాలేజీతో హెల్త్ హబ్ గా, ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దానన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అల్లర్లు, అరాచకాలు, దందాలు, రౌడీయిజం తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. 50 కోట్లతో నర్సంపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి జీవోలు తీసుకువచ్చిన వాటిని చెల్లని జీవోలు అని ప్రచారం చేసి నేడు కమిషన్ల వచ్చే కాంట్రాక్టు పనులు మాత్రమే చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై నేను తెచ్చిన నిధులను కోర్టుకెళ్లి ఆపిన దొంగలు ఇవ్వాలా కాంట్రాక్ట్ పనులు చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న వారే అభివృద్ధి ఎక్కడ అని అడుగుతున్నారు రెండు సంవత్సరాలల్లో మీరు చేసిన అభివృద్ధి ఎక్కడున్నదో చెప్పగలరా అని ప్రశ్నించారు. 6 గ్యారంటీలు 420 హామీల అమలు ఎక్కడన్నారు. ప్రజలను మోసం చేసి గెలిచిన దొంతి మాధవ రెడ్డి హామీల అమలుపైన నిన్ను ప్రజలు నిలదీస్తారన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలలో గెలువలేమని హడావుడిగా జీవోలు తెస్తున్నారు. నర్సంపేట మున్సిపాలిటీ ప్రజలు మిమ్మలను నమ్మరు మీ కాంట్రాక్టు పనుల కోసమే కొత్త జీవోల నాటకమన్నారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీలో గెలిస్తే అరాచకాలకు,దాదులకు రౌడీయిజానికి లైసెన్స్ ఇచ్చినట్లే, నర్సంపేటకు నాకంటే ముందు శాసనసభ్యులుగా ఉన్నవాళ్ల చేస్తున్న అభివృద్ధి కంటే 10 రేట్లు ఎక్కువ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ హయంలో జరిగిందన్నారు. నేను శాసన సభ్యుని ఉన్నప్పుడు నా కుటుంబంతో సహా ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిత్యం మీకు అందుబాటులో ఉన్నానన్నారు. మార్పులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది. ఆరోగ్యాలంటే 420 హామీలను చెప్పి పేద ప్రజలను మహిళలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ రెండేళ్లలో నర్సంపేటకు ఏమొచ్చిందో ప్రజలు ఆలోచించాలని, మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ నియోజకవర్గంలో ఏ పార్టీ నాయకుడైనా కార్యకర్త అయినా మా బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎవ్వరిని ఇబ్బంది పెట్టలేదన్నారు. మాదన్నపేట మినీ ట్యాంక్ బండ్ కోసం నేను నిధులు తీసుకువస్తే పనులు చేయకుండా బిల్లులు ఎత్తుకున్న మాధవరెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూములకు రక్షణ లేదని, మున్సిపాలిటీలో గనుక కాంగ్రెస్ పార్టీ వస్తే ప్రభుత్వ భూములు మాయమైపోతాయన్నారు. మట్టి దందా, బెల్లం దందా కాంగ్రెస్ పార్టీ వారే చేయాలన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో కూడా ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని, నాయకులు ,కార్యకర్తలు సమన్వయంతో కలిసి విజయం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మెన్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు,నియోజకవర్గ నాయకులు,మాజీ ఎంపీపీలు,మాజీ జడ్పీటీసీలు,మండల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు,పట్టణ పార్టీ బాధ్యులు, మాజీ కౌన్సిలర్లు, క్లస్టర్ బాధ్యులు,మండల పార్టీ మాజీ అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థిని



చెన్నారావుపేట, జనవరి 7, ప్రభాతవార్త

జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలకు మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ద్రాక్షాయని ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం జయ తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మండల స్థాయి వ్యాసరచన పోటీలు ఎంఆర్సి చెన్నారావుపేటలో మండల విద్యాధికారిని బైరి సరళ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులు ఇట్టి పోటీలలో పాల్గొనడం జరిగిందన్నారు. కాగా. పాఠశాల 9వ తరగతి విద్యార్థిని సిహెచ్ ద్రాక్షాయని మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైందన్నారు. అలాగే గైడ్ టీచర్లుగా పాఠశాల ఉపాధ్యాయుడు సుందర్ హంస రామకృష్ణ వ్యవహరించాడన్నారు. కాగా విద్యార్థిని తో పాటు గైడ్ టీచర్లను హెచ్ఎం జయ, ఉపాధ్యాయులు రాగి శశిధర్, మొగిలి, మాధవి, సతీష్ కుమార్, రమాదేవి, క్రాఫ్ట్ టీచర్ ఇందిర అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా విజేతగా నిలవాలని సూచించారు.

## యూరియా స్టాక్ గది పరిశీలన

**-రైతుల టోకెన్ల పరిశీలన**

**-యూరియా ఎలా పంపిణీ చేస్తున్నారు**

దుగ్గొండి,జనవరి 7,ప్రభాతవార్త



రైతులకు యూరియా ఎలా పంపిణీ చేస్తున్నారని యూరియా పరిశీలన ప్రత్యేక అధికారి ఎ.సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని దుగొండి, చాపలబండ, తిమ్మంపేట, మహ్మదపురం గ్రామాల్లో బుధవారం యూరియా నిల్వ గదిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు క్రమపద్ధతిలో ఉండి టోకెన్లు తీసుకోని బస్తాలను తీసుకోవాలన్నారు.యూరియా కోసం ఎవరు ఆందోళన పడవద్దన్నారు.బుధవారం ఎన్ని బస్తాలు వచ్చినవి,సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్యామ్, ఏఈఓలు హన్మంతు, రాజేష్, విజయ్, సిఐ భిక్షపతి, ఓంకార్, సిబ్బంది రాజబాబు, రవి, రాకేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్దుంపురం ఊర చెరువు రైబంది ఖరారు

చెన్నారావుపేట,జనవరి 7,ప్రభాతవార్త

స్థానిక ముగ్దుంపురం ఊర చెరువు రైబంది ఖరారు అయినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. స్థానిక రైతుల సమాచారం మేరకు నర్సంపేట ఆర్డిఓ రజాక్ ఎంపిఒ మోనికలు బుధవారం గ్రామం చేరుకున్నారు. రైతులతో కలిసి ఊర చెరువు నీటిమట్టాన్ని పరిశీలించారు. ప్రతియట మాదిరిగానే యాసైంగిలో ఏడాది 50 ఎకరాలలో వరి పంట సాగు చేయవచ్చని వారు నిర్ధారించారు. కాగా ఆయకట్టు పరిధిలోని కొత్తపల్లి ప్రభాకర్ రావు పొలం నుండి గొర్రె బిక్షపతి పొలం వరకు యాసంగి వరి పంట సాగు చేసుకోవచ్చన్నారు.అలాగే రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.అంతేగాక నిబంధనలు అతిక్రమించి అక్రమంగా సాగుచేసిన నీటి చౌర్యానికి పాల్పడిన చర్యలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు మాధవరావు, రామచంద్రారెడ్డి, యుగంధర్ రెడ్డి, మల్లారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఒడెలు, బాలు, పాల్గొన్నారు.

## నెక్కొండ నుంచి శబరిమలకు అయ్యప్ప స్వాముల శబరి యాత్ర



నెక్కొండ,జనవరి 7,ప్రభాతవార్త

నెక్కొండ మండలం గుండ్రపల్లి, నెక్కొండ గ్రామాల నుంచి బోళ్ల ఆనందయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలుదేరారు.నెక్కొండ నుంచి ప్రారంభమైన ఈ యాత్రలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాజీ ఎంపీపీ అజయ్ కుమార్,తాటిపర్తి అంజన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు స్వాములు రైలు మార్గం ద్వారా శబరికి బయలుదేరారు. యాత్ర ప్రారంభ సమయంలో గ్రామాల్లో భక్తి వాతావరణం నెలకొంది.అయ్యప్ప స్వాములు స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో శబరిమల యాత్రను ప్రారంభించగా గ్రామస్తులు వారికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# పాకాల మహిళా బ్యాంకులో రంగవల్లుల పోటీ

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త



నర్సంపేట పాకాల మహిళా బ్యాంకులో రంగవల్లుల పోటీలు మ్యాక్స్ అధ్యక్షులు పెండెం రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విభిన్న రకాల ఆలోచనలతో మహిళలు తీర్చిదిద్దిన అందమైన రంగవల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని రాజేశ్వరి అన్నారు. 100 మంది పైగా మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మొదటి బహుమతి తాటిపాముల నాగలక్ష్మి, రెండవ బహుమతి క్యాథమ్ స్రవంతి మూడవ బహుమతి గుమ్మ పెళ్లి శైలజ లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాక్స్ కార్యదర్శి ఇమ్మడి పద్మ, దేవులపల్లి వాణి గుడిశాల వనజ బొమ్మగాని మంజుల, గొర్రె రాదా కీసర విజయ ప్రసన్న నల్ల భారతి కుడిపూడి అరుణ, గుర్రపు అరుణ పెండెం స్పందన పాలడుగుల అనిత తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బాపునగర్ గ్రామసర్పంచ్

చెన్నారావుపేట, జనవరి 7, ప్రభాతవార్త



మండలంలోని బాపునగర్ గ్రామ నూతన సర్పంచ్ మాలోతు రామచంద్రు బుధవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన నేపథ్యంలో సర్పంచ్ రామచంద్రు క్యాంపు కార్యాలయానికి తరలివెళ్లారు. కాగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అలాగే గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీతో వారు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో జాటోతు దేవ్లా, వార్డు సభ్యుడు వీరభద్రు, ప్రభుదాస్, బాదావత్ రాజు ఉన్నారు.

**-గ్రామ పార్టీ అధ్యక్షుడు సస్పెన్షన్....**

కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బాదావత్ రాజేందర్‌ను సస్పెండ్ చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నిల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, మాజీ ఎంపిపి వీరారెడ్డి సూచన మేరకు సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఇతని స్థానంలో నూతన గ్రామ పార్టీ అధ్యక్షుడిగా బాదావత్ రాజును నియమించడం జరిగిందన్నారు.

## మద్ది మేడారం జాతరలో అభివృద్ధి పనులు ప్రారంభం

నల్లబెల్లి, జనవరి 7, ప్రభాతవార్త



మండలంలోని నాగరాజు పల్లె శివారు మద్ది మేడారం జాతరలో బుధవారం అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణలో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఆర్డబ్ల్యూఎస్ డీఈ దేవేంద్రరావు పేర్కొన్నారు. ముందుగా మన దేవతలైన సమ్మక్క సారమ్మైన ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత రఘున, జాతర చైర్మన్. వబ్బు రాజేష్ అధ్యక్షతన ప్రారంభమైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కింది స్థాయి అధికారులకు ఆదేశించినట్లు సంబంధిత శాఖ ఉన్నతాధికారి దేవేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ. నిర్మల, ఏఈ ప్రభావతి. మామిండ్ల వీరయ్య, సర్పంచ్ ఏదా కుల సరోజన సంపత్ రెడ్డి. స్థానిక ఉప సర్పంచ్ బైరి శోభన్, పంచాయతీ కార్యదర్శి విష్ణు, అది కాదు జాతర పూజారి ఇమొయిల్ గిరిశెట్టి నాగరాజు,గుండ్లపహాడ్.మాజీ సర్పంచ్ కడదురి కటయ్య, చరణ్ సింగ్ ,చిరంజీవి, నరసయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

విద్యార్థులు చదువుతోపాటు
క్రీడల్లో రాణించాలి
అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి
రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల
ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క








**ప్రభాతవార్త ఏటూరు నాగారం జనవరి 7.:** క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని కొమురం భీమ్ మైదానంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన కమిషన్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా ఐఏఎస్ నేతృత్వంలో రాష్ట్రస్థాయి ఆరవ గిరిజన సంక్షేమ క్రీడా పోటీలను బుధవారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క జాతీయ పతాకం మరియు క్రీ డా పతాకాన్ని ఎగురవేసిన అనంతరం క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. అనంతరం 6జోనుల క్రీడాకారులు జోనల్ క్రీడా దుస్తులలో అతిథులకు క్రీడా వందనం తెలిపారు . ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీలు ములుగు జిల్లాలో నిర్వహించడం చాలా గర్వకారణం అని అన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు క్రీడాకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎప్పుడూ ముందుం టుందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు . విద్యార్థులు కొమరం భీమ్ స్ఫూర్తి తో క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలి అన్నారు .సూదురా ప్రాంతాలనుంచి వచ్చిన క్రీడా కారులు అందరు స్నేహపూర్వకంగా ఆడాలి అని అన్నారు. వివిధ జిల్లాల నుండి క్రీడల్లో పాల్గొనటానికి వచ్చిన క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు . విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆదివాసి గిరిజన విద్యార్థుల్లో క్రీడల్లో నైపుణ్యతను ప్రోత్స హించడం, ప్రతిభావంతులను గుర్తించడం, రాష్ట్రస్థాయిలో అవకాశాలు కల్పించడమే ఆరవ రాష్ట్రస్థాయి గిరిజన క్రీడ పోటీల ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో మన ట్రైబల్ విద్యార్థులు రానించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ట్రైబల్ విద్యతో పాటు క్రీడల్లో రాణించడానికి తగిన ప్రోత్సహం వ్యాయామ ఉపాధ్యాయులు ఐ. టీ. డి. ఏ పాలన అధికారులు కృషి చేయాలని దానికి కావాల్సిన సహకారం ఒక ట్రైబల్ బిడ్డగా నానుండి తప్పకుండ ఉంటుందని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యాంగా మాన సికంగా దృడంగా ఉండాలంటే క్రీడలు ఎంతో ముఖ్యమని చిన్నతనంనుండే విద్యార్థులు సేవా బావం కలిగి ఉండాలని ,పాఠశాలలోని తన బాల్యన్ని గుర్తుచేసుకున్నారు.

అనంతరం ప్రాజెక్టు అధికారి చిత్రమిశ్రా గారు 600మీటర్లు 14సంవత్సరాల పరుగు పందాన్ని ప్రారంభించారు ఇందులో మొదటి బహుమతి లీ. చరణ్ జోన్ 2,రెండవ బహుమతి శి. సోను 1జోన్, శి. ధీరజ్ జోన్ 1 తృతీయ బహుమతి పొందారు ఈ పోటీలలో కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, టెన్నికైట్, అతలిటిక్స్, అర్చరీ, రన్నింగ్, వివిధ విభాగాలు 14,17సంవత్సరాల విభాగంలో బాల, బాలిక విద్యార్థులు 6జోన్ ల నుండి 1500మంది విద్యార్థులు 200మంది వ్యాయమ ఉపాధ్యాయులు, 15మంది స్పోర్ట్స్ అధికారులు, ప్రతి క్రీడా కన్వీనర్లు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు. .




## వర పూజకు రావాలని మంత్రి సీతక్కకు, అధికారులకు ఆహ్వానం.

మంత్రి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ.



**మంగపేట జనవరి7, ప్రభాతవార్త.** ఈ నెల 15న జరిగే మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహా స్వామి మల్లూరు గ్రామం లో అంగరంగా వైభవంగా జరిగే శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహా స్వామి, అమ్మర్ల వరపూజ నిశ్చయ తాంబూల స్వీకరణ కార్యక్రమానికి రావాలంటూ మంత్రి సీతక్కతో పాటు పలువురు ప్రముఖులకు ఆలయ కార్యనిర్వాహణా ఆ ధికారి ఆర్.మహేష్ తో పాటు ఆలయ బృందం బుధవారం ఆహ్వానించారు. మేడారంలో మంత్రి సీతక్క ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ములుగు జిల్లా ఎస్పీ.సుధీర్ రామనాథ్ కేకన్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆలయ ప్రధాన అర్చకుడు ముక్కామల రాజశేఖర శర్మ తదితరులు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారి వరపూజ కార్యక్రమానికి రావాలని అదే విధంగా దానికి సంబందించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవరి 15 వ తేదీన సంక్రాంతి రోజున ఎంతో వైభవంగా మల్లూరు గ్రామం లోని మండపం వద్ద జరిగే శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారి వరపూజ కార్యక్రమానికి రావాలంటూ వారిని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.మహేష్, ఆలయ ప్రధాన అర్చకుడు ముక్కామల రాజశేఖర శర్మలు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గోనె లక్ష్మీనారాయణ,తదితర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామానికి పాఠశాలలే సామాజిక పునాదులు



**తాడ్వాయి (ములుగు బ్యూరో )ప్రభాతవార్త:** కాటాపూర్ పాఠశాల లో బీలీ సుధాకర్ అధ్యక్షతన నూతన సర్పంచ్ దిడ్డి మోహనరావు మరియు పాలక వర్గానికి ఘనముగా సన్మానము చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా గడ్డి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలు గ్రామం లో భవిష్యత్తు తరాల తయారి కేంద్రాలు అని పాఠశాలలను పరిరక్షించుకుంటేనే మెరుగైన సమాజం నిర్మాణం జరుగుతుందని అందుకనే నూతన పాలక వర్గం పాఠశాలల అభివృద్ధి కి తోడ్పడాలని కోరారు.అలాగే పాలక వర్గానికి ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. సర్పంచ్ దిడ్డి మోహనరావు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి పంచాయతీ స్థాయి నుంచి పూర్తి సహకారం అందిస్తానని, విద్యా సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తానని తెలిపారు.తరువాత సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుమెంబర్లను ఉపాధ్యా యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు బాణాల సుధాకర్, సర్పంచ్ దిద్ది మోహనరావ్ ఉపసర్పంచ్ వెంకట నర్సయ్య తితిశిది చైర్మన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు శకృనాయక్ , పాపారావు, జీవనల్ ,అక్బర్ భాషా, కోడూరు సమయ, సాంసంగ్, రాజేష్ ,జైపాల్,విజయ, శ్రీదేవి,మోహన్, పాల్గొన్నారు

## మేడారం జాతరకు 251 కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం

లక్ష్మీపురంలోని పెనక వంశస్తులు చేస్తున్న పగిడిద్దరాజు ఒకరోజు బాసచేసే పగిడిద్దరాజు దేవాలయం మరిచారు.






**గోవిందరావుపేట ప్రభాతవార్త** మేడారం జాతర ప్రారంభమయ్యే ముందు, పగిడిద్దరాజును, పూనుగొండ్ల నుండి మేడారానికి కాలినడకన, ఊరేగింపుగా తీసుకువస్తారు. దీనినే ఖిపగిడిద్దరాజు పయనంఖి అని పిలుస్తారు.మేడారం సమ్మక్కసారలమ్మ జాతరలో పునుగోళ్ల పగిడిద్దరాజు ఒక ముఖ్యమైన దైవం, పగిడిద్దరాజు సమ్మక్క దేవత భర్త. ఈయనను ఆదివాసీలు తమ ఆరాధ్య దైవంగా కొలుస్తారు. లక్ష్మీపురంలో బస చేసే వారికి కనీస సౌకర్యాలు కల్పించలేనీ స్థితిలో ఉన్నామా,ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన లక్ష్మీపురం వచ్చే పగిడిద్దరాజు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, లక్ష్మీపురం పెనక వంశస్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు

## ప్రాజెక్ట్ నగర్ గిరిజన ఆశ్రమ పాఠశాల బాలికల స్వయం పరిపాలన దినోత్సవం

గోవిందరావుపేట ప్రభాతవార్త



ప్రాజెక్ట్ నగర్ పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, ప్రాజెక్ట్ నగర్ హెచ్ఎం రజిని, డే వార్డెన్ ఆర్ శ్రావ్య, ఐటిడిఏ పిఓ తులసి, ఐటిడిఏ డిడి హాసిని, ఐ టి డి ఏ ఏటి డి ఓ భీమి, పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు. పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల హెచ్ఎంగా రజిని తో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. హెచ్ఎం చేరాలు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ టీచర్ యు. నాగమణి, ప్రాజెక్ట్ నగర్ ఎంపీపీ టీచర్ అరుణ్ కుమార్, జడ్జిలుగా విధులు నిర్వహించారు.

## గుడియమ్మ గుడి నిర్మాణానికి పూజలు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని గుడియమ్మ గుడి నిర్మాణానికి వెంకటాపూర్ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ స్వామి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గుడియమ్మ గుడి నిర్మాణం ఎట్టకేలకు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ గుడి ఆవరణలో భక్తులకు సరైన సౌకర్యాలతో నిర్మాణ పనులు చేపట్టి త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీను ఎన్ఎస్యు ఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, ఉప సర్పంచ్ రాజు, నాయకులు నల్లకోటి, సునీల్, శ్రావణ్, కోటి, రాజిరెడ్డి, జాకీర్, సాంబయ్య, బుస గణేష్, తోట రాజు, తదితరులు పాల్గొన్నారు.



## రైతన్న అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 07**

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు.రైతులకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. రాయపర్తి మండలం,మైలారం గ్రామంలో. ఈరోజు రాయపర్తి మండలం,మైలారం గ్రామంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి రైతుల పంట పొలాలకు సాగునీటిని విడుదల చేసిన డి ఈ కిరణ్ ,మరియు ఏ ఈ బాలరాజు, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రేడ్డి ,బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్ గ్రామ సర్పంచ్ చిర్ర వేణు వ్యవసాయ రంగానికి



నిరంధించేందుకు రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని,రైతులు అధికారులకు సహకరించి సాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు రైతులు రైతు సంఘాలు తదితరులు పాల్గొన్నారు.




## నేటి నుండి సీఎం కప్ టార్ టార్చ్ ర్యాలీ

**ప్రభాతవార్త సుబేదారి:**

ప్రతిష్టాత్మక చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీల సన్నాహక కార్యక్రమంలో భాగంగా టార్చ్ ర్యాలీని ఈనెల 8 ,9 తేదీలలో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఈనెల 8న ఉదయం 9 గంటలకు జవహర్లాల్ నెహ్రూ స్టేడియం నుండి సీనియర్ క్రీడాకారులు యువకులతో ఈ టార్చ్ ర్యాలీ ప్రారంభమై పబ్లిక్ గార్డెన్, అదాలత్ మీదుగా హంటర్ రోడ్డు గుండా కొనసాగి ఐనవోలు, కాజీపేట్, ధర్మసాగర్, వేలేరు ,భీమదేవరపల్లి ఎలుకతుర్తి హాసన్పర్తి మండలాల్లోని పలు గ్రామాల ద్వారా ఈ టార్చి ర్యాలీ కొనసాగుతుంది. జిల్లా క్రీడల శాఖ ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనం ద్వారా ఆయా మండలాలు, గ్రామాల్లోని క్రీడా సంఘాల బాధ్యులు యువజన సంఘాల బాధ్యులు, పాఠశాల విద్యార్థులు భాగస్వాములు కానున్నట్లు చెప్పారు. ఈ ర్యాలీ విజయవంత నిర్వహణ కోసం జిల్లా క్రీడా శాఖలోని కోచ్ లకు పలు మండలాలకు బాధ్యులుగా నియమించినట్లు ఆయన తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన వార్డు మెంబర్లు

**ధర్మసాగర్ జనవరి 07( ప్రభాతవార్త**

)హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామంలో ఉన్న క్రషర్ల కారణంగానే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మరిన్ని క్రషర్లకు అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ వార్డు మెంబర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు క్రషర్ అనుమతులకు ఎన్ఓసి ఇవ్వకూడదని కోరుతూ డిప్యూటీ తహశీల్దార్‌కు అభ్యంతర పత్రాన్ని సమర్పించారు.గ్రామ పరిధిలో పనిచేస్తున్న క్రషర్ల వల్ల శబ్ద కాలుష్యం దుమ్ము ధూళి పెరిగి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని వ్యవసాయ భూములు నష్టపోతున్నాయని వార్డు మెంబర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని క్రషర్ నిర్వాహకులు చేస్తున్న బ్లాస్టింగ్ ల వల్ల కోతులు అక్కడ ఉండలేక ఇండ్లలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు.3 రోజులకు ముందు గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డులో కొత్త క్రషర్‌కు సంబంధించిన ఎన్ఓసి నోటీసు వెలువడటంతో గ్రామ ప్రజల్లో భయం



నెలకొందని భవిష్యత్తులో పర్యావరణానికి మరింత హాని కలిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ధర్మసాగర్ గ్రామాన్ని కాలుష్యరహితంగా నివసించదగిన ప్రాంతంగా ఉంచాలంటే క్రషర్ అనుమతులను పూర్తిగా నిలిపివేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ప్రజల అభిప్రాయాలను వార్డు మెంబర్ల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని క్రషర్‌లకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా తగిన నిర్ణయం తీసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్‌ను బుధవారం కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు మ్యాకలసాంబరాజ కొట్టె భాను చందర్ బెల్లం ప్రేమ్ కుమార్ చిలుక ప్రతిభ జాలిగపు కళ్యాణి బొడ్డు రఘు ప్రసాద్ పాల్గొన్నారు

## మొక్కజొన్నలో సమగ్ర యాజమాన్యం పద్ధతులు

**జనవరి 8,ప్రభావార్త దామెర మండలం.**



దామెర మండలంలోని పులుకుర్తి గ్రామంలోని మొక్కజొన్న పంటలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు గోపు రమేష్, గోపు సతీష్, కాసెట్టి వేణు, ప్రభాకర్ మరియు ఏఈఓ రామకృష్ణ సందర్శించడం జరిగింది. కాండం తోలుచు పురుగు మొవ్వ తోలుచు పురుగు లను గమనించడం జరిగింది వీటి నివారణకై పిల్ల పురుగుల దశలో కార్బోఫ్యురాన్ 3బి గుళికలు నాలుగు కేజీలు ఒక ఎకరానికి, పంటను ఎక్కువ శాతం లో నష్టపరిచిన దశలో మాత్రమే పురుగుమందులను పిచికారి చేయాలి.క్లోరంత్రానిలిప్రోలే 18.5!! 60 ఒక్క ఎకరానికి, క్లోరోపైరిఫాస్ 50!! 400 ఒక ఎకరానికి, మరియు 10000పిపిఎం వేప నూనె 5 ఎంఎల్ లీటర్ నీటికి ఇంటర్పిడ్ 250 ఒక ఎకరానికి 200 లీటర్స్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

## జంక్షన్ ల నిర్మాణంతో ట్రాఫిక్ జామ్ కు బ్రేక్

**ఎస్బిఐ సెంటర్ బస్టాండ్ సెంటర్ లు ముఖ్యం**

**( పరకాల ప్రభాత వార్త )**

పరకాల నియోజకవర్గ కేంద్రం, పురపాలక సంఘం పరిధిలో జంక్షన్ ల నిర్మాణంతోనే ట్రాఫిక్ జామ్ సమస్యకు బ్రేక్ పడుతుందని స్థానికులు చెబుతున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరకాల పట్టణానికి నాలుగు జంక్షన్ లు మంజూరయ్యాయి. అందులో అంబేద్కర్ సెంటర్, మొగుళ్ళపల్లి క్రాస్, వెల్లంపల్లి క్రాస్ (అంబాల రోడ్డు ) వద్ద మూడు జంక్షన్ లు పూర్తి నిర్మాణాలు,విగ్రహాల ఏర్పాటు జరిగింది. నాలుగవ జంక్షన్ బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద నిర్మించాల్సి ఉంది. అయితే ఆ ప్రాంతంలోని నివాసులైన ఇంటి యజమానుల పూర్తిగా కూల్చివేతకు గురి అవుతున్నాయని చట్టాలను ఆశ్రయించి తమ భవనాలను కాపాడుకోవడానికి యత్నిస్తుండడం గమనార్హం. ఏ చట్టాలైన ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని న్యాయం చేస్తాయనేది గమనార్హం. ప్రధానంగా బస్సు స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద రోడ్డు వెడల్పు సమయంలో ఆస్తులను కాపాడుకోవాలని చూస్తున్న యజమానులు మరోవైపు ఉన్నవారికి అన్యాయం జరిగిన కిమ్మనకుండా



ఉండిపోయారు. డివైడర్ సాక్షి గా వాస్తవం అక్కడ కనిపిస్తోంది. తాత్సారం చేయకుండా జంక్షన్ నిర్మాణం పూర్తి చేసినట్లయితే, నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలను నియంత్రించే వీలు ఏర్పడుతోంది. అలాగే ఎస్బిఐ సెంటర్ వద్ద కూడా జంక్షన్ ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. జంక్షన్ లు పూర్తిస్థాయిలో నిర్మితమైతే పరకాల సుందరీ కరణ సాక్షాత్కరిస్తుందని, అంతే కాకుండా స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో పరకాలలో కూడా నర్సంపేట లాంటి మార్క్ చూపిస్తానని ఇచ్చిన హామీ కూడా నెరవేరినట్లు అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే గారూ... జర శోంచో!

## జాతరపై ఆర్టీసీ సిఐ ఎంఎఫ్ లతో సమీక్ష సమావేశం




**"జనవరి 7 , ప్రభాతవార్త, హన్మకొండ**

:బుధవారం మేడారం జాతరపై సికింద్రాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ రీజియన్ ల సి.ఐ, ఎం.ఎఫ్ ల తోటి హనుమకొండ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ సెంటర్ లో మేనేజర్ డి. విజయభాను అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం సమ్మక్కసారలమ్మ జాతర (జనవరి 2831) సమీపిస్తున్న తరుణంలో ముఖ్యంగా ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ కీలక అంశాలపై దశా దిశా నిర్దేశించారు. మేడారం జాతరలో ప్రయాణికులు రద్దీ భారీగా ఉండే దృష్ట్యా సేఫ్టీ కోసం పలు సూచనలు చేశారు. మేడారం బస్టాండ్ లో అవుట్ గోయింగ్, ఇన్కమింగ్, పార్కింగ్ ఏరియాస్, బస్సులు వచ్చే దారి, మరియు, అలైటింగ్ పాయింట్ లలో బోర్డుల ఏర్పాటు తదితర అనేక అంశాలపై సి.ఐ, ఎం.ఎఫ్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా బస్సులు బ్రేక్ డాన్స్ చూడాలని డ్రైవర్లు గుడ్ కండిషన్ తో ఉండే విధంగా చూడాలని కండక్టర్లు కూడా జాతర డ్యూటీలు చేసేవారు ప్రయాణికులతో మంచి ప్రవర్తన కలిగి ఉండే విధంగా చూడాలని ముఖ్యంగా బస్సులు ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండే విధంగా చూడాలని అవుట్ డిపో డ్రైవర్స్ జాతర డ్యూటీ లపై వరంగల్ రీజియన్కు వచ్చేటప్పుడు వారితో పాటు వారి వెంట మెడికల్ కిట్ తీసుకొని రావాలని వారికి ఏమైనా షుగర్ డిపి ఇతర జబ్బులు ఉంటే వారి వెంట వాటికి సంబంధించిన మెడిసిన్ తీసుకొని వచ్చే విధంగా వారిని అప్రమత్తం చేయాలని వారితోపాటు దోమ తెర ఒడోమస్ దోమల ఆయింట్మెంట్ తీసుకురావాలని అన్నారు ప్రతిబస్కు ఇద్దరు డ్రైవర్లు ఉంటారని ఒక డ్రైవర్ డ్యూటీ చేస్తున్నప్పుడు మరొక డ్రైవర్ వాటికి ఏర్పాటు చేసిన డిపోలలో రెస్ట్ తీసుకోవాలని తద్వారా విధులు సక్రమంగా నిర్వహించవచ్చుని అన్నారు అలాగే జాతరలో సొంత వాహనాల లో ప్రయాణం చేయవద్దని వాటి వల్ల ట్రాఫిక్ జామ్ తో పాటు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ఆర్టీసీ బస్సులను ప్రయాణించాలని అన్నారు అలాగే ఇతర రీజన్ నుండి వచ్చే బస్సులు టైం ప్రకారం వరంగల్ రీజియన్ కి రావాలని వచ్చే విధంగా మెహబూబ్ నగర్ సికింద్రాబాద్ హైదరాబాద్ రీజియన్ లా ఎం ఎఫ్ లు సిఐలు చూడాలని అన్నారు. ఈ సందర్భంగా జాతర లో విధులకు నియమించబడే డ్రైవర్లు, మరియు కండక్టర్లు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించే విధంగా అసిస్టెంట్ మేనేజర్లు, కంట్రోలర్లు. ఎస్డిఐలు, సేఫ్టీ వార్డెన్లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, క్రమశిక్షణతో వ్యవహరించాలని ప్రయాణికుల్లో ఆర్టీసీ పై మంచి అవగాహన కల్పించాలని, మద్యం సేవించి విధులకు హాజరు అవడం, నిరక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి అనుచిత ప్రవర్తనకు ఎవరు పాల్పడవద్దని అన్నారు. ట్రాఫిక్ జాములు ఏర్పడకుండా ఉండేందుకు జిల్లా ఆర్టిసి యంత్రాంగం ట్రాఫిక్ పోలీస్ మరియు ఇతర శాఖలతో సమర్థవంతంగా సమన్వయం కొనసాగించాలని అన్నారు. వాహనాలను రోడ్డుకు అడ్డంగా నిలపడం లేదా ఇతరత్రా ఏమి చేయవద్దని, ప్రమాదాలు జరగకుండా ఉండేవిధంగా డ్రైవింగ్ చేయాలని, ప్రమాదాలు లేదా ఇతర అసాధారణ సంఘటనలు జరిగిన వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జాతర విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేసి ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, పి.ఓ డి. సైదులు, ఏ ఓ రవీందర్, ఏ.టీ.ఎం మల్లేశం, ఆర్ ఎం ఆఫీస్ ఎం.ఎఫ్ గోపాల్ రెడ్డి, వరంగల్ 1 డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, జెడ్ ఎస్ టి సి సిస్టం సూపర్వైజర్ ప్రసాద్, ఐటిఐ ఇంచార్జ్ ఎడిసి గంభీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సాయుధ పోలీసుల పనితీరు అభినందనీయం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ క్రైం జనవరి 7 ప్రభాతవార్త



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ పోలీసుల పనతీరు అభినందనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం సిటి ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాన్ని తనిఖీ చేసారు. ఈ ఉదయం పోలీస్ పరేడ్ మైదానంకు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ అధికారులు పుష్పాగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాయుధ పోలీసులు నిర్వహించిన పోలీస్ పరేడ్‌ను పోలీస్ కమిషనర్ తిలకించారు. అనంతరం పోలీస్ కమిషనర్ సిబ్బందికి అయుధాలపై వున్న పరిజ్ఞానం, వాటిని వినియోగించే పద్దతులు, సిబ్బంది నిర్వహించే అయుధ పరేడ్, వ్యాయామం, యోగా మొద్కలెనవి పరిశీలించిన ఈ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బంది క్షేత్ర స్థాయిలోనే రివార్డులను ప్రకటించారు. వీటితో పాటు పోలీసు కమిషనర్ డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజబుల్, మోటార్, అయుధగారం విభాగాల పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి సిబ్బంది పనితీరును సిపి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ పోలీస్ విభాగం ఏర్పాటయిన అనంతరం వరంగల్ కమిషనరేట్ విభాగంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలతో మొట్టమొదటి సారిగా రుద్రమ ఉమెన్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ విభాగం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విభాగంలో పనిచేసే మహిళలు పురుషులతో సమానంగా ప్రత్యేకంగా కంమాండో తరహాలో శిక్షణ పూర్తి చేయడంతో పాటు, అన్ని దేహదారుఢ్య శిక్షణ, అయుధ శిక్షణలో ఈ రుద్రమ ఉమెన్స్ పోలీస్ స్పెషల్ ఫోర్స్ విభాగం మహిళా పోలీసుల పనితీరును పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమెన్ స్పెషల్ ఫోర్స్ సిబ్బంది తమ కళ్ళకు గంతలు కట్టుకోని వారికి ఇచ్చిన అయుధాలను విడదీయడంతో పాటు, తిరిగి వాటిని జోడిరచడం లాంటి విన్యాసాలను తిలకించిన పోలీస్ కమిషనర్ రుద్రమ ఉమెన స్పెషల్ పోలీస్ ఫోర్స్ సిబ్బందిని అభినందించడంతో పాటు వారికి రివార్డులను ప్రకటించారు. ఈ తనిఖీల్లో అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, శ్రీనివాస్, రవి, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా, ఏసిపిలు నాగయ్య, సురేంద్ర, ఆర్.ఐ స్పర్జన్ రాజ్, సతీష్, శ్రీధర్, చంద్రశేకర్‌తో పాటు ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# హజరత్ మాషూక్ఎరబ్బాని 470వ దర్గా ఉత్సవాలు

వరంగల్ సిటి జనవరి7 ప్రభాతవార్త



వరంగల్ నగరంలో ఈ నెల 11,12,13 తేదీల్లో కరీమాబాద్ ప్రాంతంలో హజరత్ మాషూక్ఎరబ్బాని 470వ దర్గా ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి నవీద్ బాబా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాషూక్ఎరబ్బాని దర్గాలో ఉత్సవాల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరంనవీద్ బాబా మాట్లాడుతూ జనవరి 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు దర్గా పీఠాధిపతి నివాసంలో ఫాతిమాతో ఉరుఫ్ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 12వ తేదీన రాత్రి 9 గంటలకు సందల్ సాని మరియు ప్రత్యేక వేడుకలు నిర్వహించనున్నారు. 13వ తేదీన ఖురాన్ పఠనం అనంతరం హజ్రత్ సయ్యద్ షా హైదర్ ఇల్లాలుద్దీన్ ఖాద్రి జిలానీకి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు దేశ నలుమూలల నుంచే కాకుండా వివిధ దేశాల నుంచి సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని ఆయన తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖలతో పాటు జిల్లా అధికారులు సమన్వయంతో అన్ని సహాయక చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హజరత్ మాషూక్ఎరబ్బాని 470వ దర్గా ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి నవీద్ బాబా కోరారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయండి

## ఒబిసి జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్

వరంగల్ సిటి జనవరి7 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు వరంగల్ పర్యటనను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ కార్యకర్తలను కోరారు. ఖిలావరంగల్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో నిర్వహించిన బిజెపి ముఖ్య నాయకుల సమావేశానికి బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పర్యటనను విజయవంతం చేయడానికి కావలసిన కార్యక్రమాలు, జన సమీకరణ గురించి వివరించారు. సీనియర్ నాయకులు అంకాల జనార్ధన్, ఇనుముల అరుణ్, మోహనాచారి, చంద్రమోహన్, పోలేపాక జనార్ధన్, కర్నె రవీందర్, బక్కి రంజిత్, ప్రధాన కార్యదర్శులు కర్నే వాసుదేవ్, గొళ్ల రాజ్ కుమార్, స్వర్ణజా, ఆరె కార్తీక్, దూడ పరమేష్, షేర్ల అనిల్, కర్నె వరుణ్, యాంశెట్టి రంజిత్, గోపి, హస్తిక్, కార్తీక్, రాము, నరేష్, డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

## ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిన వరంగల్ జిల్లారన్నర్స్ గా నిలిచిన హైదరాబాద్ జిల్లా

వరంగల్ సిటి జనవరి7 ప్రభాతవార్త




వరంగల్ నగరంలోని ఓ సిటీ లక్ష్మీ మ్రపురం లోని ఇండోర్ స్టేడియం లో అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూడో పోటీల నిర్వహించారు. వరంగల్ జిల్లా అండర్ 19 కార్యదర్శి ఇన్ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన క్రీడా కార్యక్రమం లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ వరంగల్ చైర్మన్ బొమ్మినేని రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జూడో క్రీడ శారీరక దృఢత్వం మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఒలంపిక్ గుర్తింపు పొందిన క్రీడలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, జూడో వంటి క్రీడల తో ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు జీవితాన్ని మార్చే గొప్ప అవకాశమని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు క్రీడలు కోసం అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. వరంగల్ జిల్లాలో పూర్తిస్థాయి స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయాలనే ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని న్యాయపరమైన సాంకేతిక సమస్యలు పరిష్కారమైన వెంటనే వార్షిక బడ్జెట్ లో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ఛాంబర్ అధ్యక్షులు స్పష్టం చేశారు. అనంతరం ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిన వరంగల్ జిల్లా క్రీడాకారులకు ఛాంపియన్షిప్ బహుమతులు, క్రీడాకారులకు బంగారు, రజితం, కాంస్య పథకం మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోశాధికారి న్యూఢిల్లీ !! తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు కైలాష్ యాదవ్, వరంగల్ జిల్లా క్రీడా మండలి అధికారి అనిల్ కుమార్, మాజీ అండర్ 19 కార్యదర్శులు డాక్టర్ కోట సతీష్, డాక్టర్ గోపి, టోర్నమెంట్ అబ్జర్వర్లు రామయ్య, అనిత, పి ఇ టి అసోసియేషన్ అధ్యక్షులు ఏ. ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి రఘువీర్, వ్యాయామ ఉపాధ్యాయులు పద్మావతి తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం, సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదాల నివారణకు యువత ముందడుగు

## కోళ్ల సముద్రం వద్ద రహదారి ఇరువైపులా పిచ్చి చెట్ల తొలగింపు

గీసుగొండ ప్రభాతవార్త.




కోళ్ల సముద్రం వద్ద రహదారిపై జరుగుతున్న ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో ఎలుకుర్తి, ఆరెపల్లె, హవేలీ గ్రామాల యువత ప్రశంసనీయ చర్య చేపట్టారు. వాట్సప్ వేదికగా సమన్వయం చేసుకుని, రహదారికి ఇరువైపులా పెరిగిపోయిన పిచ్చి చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. ఇటీవల ఈ ప్రాంతంలో వరుస ప్రమాదాలు చోటుచేసుకోవడంతో, ప్రమాదాలకు కారణమవుతున్న చెట్లను గుర్తించిన యువత స్వచ్ఛందంగా రంగంలోకి దిగారు. చెట్ల తొలగింపుతో వాహనదారులకు దృష్టి స్పష్టంగా మారి, రహదారి భద్రత మెరుగుపడిందని స్థానికులు తెలిపారు. ఎలాంటి అధికారిక ఆదేశాలు లేకపోయినా ప్రజల భద్రతే లక్ష్యంగా యువత ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో యువత కీలక పాత్ర పోషిస్తున్నారనే విషయాన్ని ఈ చర్య మరోసారి చాటిందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఆటో కార్మికులకు జీవన భృతి కల్పించాలి

## వరంగల్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

## అధికారుల కు వినతిపత్రం అందజేసిన ఎఐసిటియు జిల్లా కమిటీ

వరంగల్ సిటి జనవరి7 ప్రభాతవార్త



తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తాటికాయల రత్నం అధ్యక్షతన వరంగల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఏ ఐ సి టి యు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఫ్రీ బస్సుల మూలంగా ఆటో కార్మికుల జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు పోషించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నేరవేర్చాలని అన్నారు. అటో కార్మికుల కు సంవత్సరానికి 12000 రూపాయలు జీవన భృతి గా, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ సౌకర్యములు, ప్రమాద బీమా సౌకర్యములు కల్పించాలని కోరారు. ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆటో కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిటి సుమన్ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులుఎండి. మహబూబ్ పాషా, ఏ ఐ సి టియు జిల్లా ఉపాధ్యక్షులు మాలోతు సాగర్, ఎస్ డి. బాబా, ఎండి ఇర్ఫాన్, ఏం డి హామీద్, ఎండి. రహమతుల్లా, జన్ను చిరంజీవి, ఎస్ కే. అజీమ్, ఎండి. అమిత్, ఎస్ డి అన్వర్, ఎండి. జాగిండర్, ఎండి మొగోల్బేగ్, ఎండి గౌస్, కే. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తుపాకీ వెంకట్‌రాముడు.. తండ్రి పేరుతో రాజకీయాలు..!

**- కేటీఆర్ వ్యాఖ్యలు రాజకీయ అవగాహన లేనితనానికి నిదర్శనం**

**- పల్లా నీకు కొనడం అమ్మడం తప్పా ఏమైనాతెలుసా..?**

**- కాంగ్రెస్ పీసీసీ సభ్యులు డా.లక్ష్మీనారాయణ నాయక్**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తుపాకీ వెంకట్‌రాముడు లాంటి వ్యక్తి తండ్రిపేరు చెప్పుకొని రాజకీయాలు చేస్తూ జనగామ జిల్లాకు నిస్సిగ్గుగా వచ్చి కాంగ్రెస్‌పార్టీ అగ్రనాయకులను దూషించడం ఆయన రాజకీయ అహంకారానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ వారి వ్యాఖ్యలను ఖండించారు. బుధవారం జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ కేటీఆర్ రాహుల్‌గాంధీ లీడర్ కాదు.. రీడర్ అని వ్యాఖ్యానించడం ఆయన రాజకీయ అవగాహన లేనితనానికి నిదర్శనం అన్నారు. కేటీఆర్ గుంటూరుప్రాంతంలో బూతు బాషలను నేర్చుకున్నట్లుగా మాట్లాడుతున్నారని, రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదని స్పష్టంచేశారు. కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ నాయకులు నేడు ప్రజలకోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతికహక్కును కోల్పోయారన్నారు. పాలకుర్తి నుంచి మూడుమార్లు గెలిచిన మాజీమంత్రి దయాకర్‌రావును ఒక సామాన్య కార్యకర్తలా కేటీఆర్ బండిపక్కన పెరిగెత్తించి అవమానించి అగౌరవపరిచిన ఘటన బీఆర్ఎస్ అహంకారానికి నిదర్శనం అన్నారు. అలాగే సీనియర్ నాయకులు కడియం శ్రీహరిని ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడటం అత్యంత విచిత్రంగా ఉందని, దశాబ్దాల అనుభవం ఉన్న నాయకుడిని అనుభవంలేని వయసు రాజకీయంతో విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జనగామకు నాయకుడిని తీసుకరావాలంటే మంచి వ్యక్తిత్వం, ప్రజలపట్ల గౌరవం ఉన్న నాయకుడిని తీసుకరావాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సూచించారు. కేటీఆర్ లాంటి వ్యక్తిని తీసుకవచ్చి జనగామ ప్రజల గౌరవాన్ని దెబ్బతీసేవిధంగా వ్యవహరించవద్దని స్పష్టంచేశారు. ఇక పల్లా రాజేశ్వర్‌రెడ్డికి రాజకీయాల గురించి ఏమైనా తెలుసా అని, అతడికి కొనడం అమ్మడం తప్ప ఇంకేమైనా తెలుసా అని ప్రశ్నించారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని అహంకార రాజకీయాలకు తగిన సమయంలో తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీలను కాంగ్రెస్‌పార్టీ కౌవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తంచేశారు. సమావేశంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి , మార్కెట్ ఛైర్మెన్ బనుక శివరాజ్ యాదవ్, మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, లోక్కుంట్ల ప్రవీణ్, మండల అధ్యక్షులు లింగాలనర్సి రెడ్డి పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ యండికి సమస్యలపై వినతి

**జనగామటౌన్, జనవరి 7 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై నాయిబ్రాహ్మణ ఫెడరేషన్ యండి నిర్మలదేవిని కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందచేసి పరిష్కరించాలని కోరినట్లు తెలంగాణ క్షౌరవృత్తిదారుల సంఘం (టీకెవీఎస్) రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అభినాష్, కార్యదర్శి చెన్నారం మల్లేశ్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజాప్రభుత్వం నాయిబ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మెన్‌ను, పాలకమండలిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. రాష్ట్రంలో వృత్తిదారుల పొట్టకొడుతున్న కార్పోరెట్ వ్యవస్థ పొటితత్వం నుండి సేవాకులాలైన



చెతివృత్తిదారుల కుటుంబాల జీవనంకోసం సమగ్రమైన రక్షణచట్టం చేయాలని, ప్రభుత్వ ఆస్పత్రిల్లో, పోలీస్‌శాఖలో ఖాళీగా ఉన్న బార్బర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఉన్న దేవాలయ పాలక మండలిలో నాయిబ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తరాల తరబడి చెతికులవృత్తిని నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటున్న మంగళవృత్తిదారులకు తలనీలాల టెండర్లలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలన్నారు. కల్యాణ కట్టల్లో పనిచేస్తున్న నాయిమహిళల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, దేవాలయాల్లో ఉన్న కళ్యాణ కట్టల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. దేవాలయాల్లో ధర్మకర్తల మండలిలో సభ్యులుగా నాయి సోదరులకు అవకాశం కల్పించాలన్నారు. వృత్తిదారులకు బ్యూటిషన్‌లో శిక్షణ ఇచ్చి వృత్తిని ఆధునీకరించాలనీ ప్రభుత్వం సొసైటిలకు సబ్సిడీ రుణాలు అందించాలన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర లా ఫోరం కో-కన్వీనర్‌గా తోట హృతిక్‌సాయి





**జనగామటౌన్, జనవరి 7 ప్రభాతవార్త :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు హైదరాబాద్‌లోని శంషాబాద్ జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహాసభలలో జనగామ జిల్లా నుండి ఏబీవీపీ రాష్ట్ర లా (విద్యార్థుల) ఫోరం కో-కన్వీనర్ గా తోట హృతిక్ సాయిని నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు హెచ్‌సీయు ప్రొఫెసర్ డాక్టర్ రావులకృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ మాట్లాడుతూ తోట హృతిక్‌సాయి వినాయక లా కళాశాలలో ఎల్ఎల్‌బీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఉంటూ అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంకోసం, ఏబీవీపీ సైతాంతిక నిర్మాణంలో క్రియాశీలకంగా పని చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో న్యాయ విద్యార్థుల సమస్యల పరిష్కారంకోసం ఏబీవిపి ని మరింత బలోపేతంకి కృషి చేస్తారని ఆశిస్తూ వారిని రాష్ట్ర లా ఫోరం కో-కన్వీనర్‌గా తీసుకున్నామన్నారు. అనంతరం నూతనంగా రాష్ట్ర లా ఫోరం కో-కన్వీనర్‌గా ఎన్నికైన తోట హృతిక్‌సాయి కి రాష్ట్ర అధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లా ఫోరం కో-కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు, వరంగల్ విభాగ్ సంఘటన కార్యదర్శి పృధ్వి లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

--

# ప్రజలకు సేవచేస్తూ కాంగ్రెస్‌పార్టీలోనే కొనసాగుతా

**- పార్టీ నాయకుడు పోతుల రాములు**

**బచ్చన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల రాములు అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఎదుగుతున్న తనపై కొందరు గిట్టనివారు కాంగ్రెస్ పార్టీ మారానని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. నేనంటే గిట్టని వ్యక్తులు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ బదనాంచేయాలని చూస్తున్నారన్నారు. ముఖ్యంగా నా ఎదుగుదల చూడలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు ఎవరు అలాంటి ఆరోపణలు నమ్మరని అని ఆయన



ధీమా వ్యక్తంచేశారు. పోచన్నపేట గ్రామంలో ప్రతీఇంటికి నేను ఎలాంటి వ్యక్తినో తెలుసు అందరికీ సాయం చేస్తూ అందరివాడిలా పేరు తెచ్చుకున్న వాడినని, మున్ముందు కూడా ప్రజలందరికీ సాయం చేస్తూ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు.

# జనగామ వార్త



## విద్యార్థులకు బ్లాంకెట్లు అందచేత



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఆంగ్ల నూతనసంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలపడానికి తమవద్దకు వచ్చేవారిని బొకేలకు బదులు పేదవిద్యార్థులకు వినియోగం అయ్యే వస్తువులను తేవాలిసిందిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఇచ్చిన సూచన మేరకు అధికారులు, ఇతరులు తెచ్చిన బ్లాంకెట్‌లను బుధవారం స్టేషన్‌ఘనపూర్‌లోని ప్రభుత్వ బాలుర, బాలికల బీసీ హాస్టల్ విద్యార్థులకు అధికారులు అందించారు. చలి విపరీతంగా ఉన్న ఈ పరిస్థితిలో తమకు బ్లాంకెట్‌లను పంపించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తంచేస్తు కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యశాఖ, సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కొడ్వటూరు నూతన పాలకవర్గానికి సన్మానం




**బచ్చన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త :**

కొడవటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో కొడవటూరు నూతన పాలకవర్గానికి సన్మానం నిర్వహించారు. బుధవారం మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కొడవటూరు పాఠశాలలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్, ఉప సర్పంచ్, సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలకవిత మురళి, ఉప సర్పంచ్ గంగం దయాకర్‌రెడ్డి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు. గ్రామ కార్యదర్శి రూప చైతన్య, ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, ఉపాధ్యాయులు అంజయ్య, శ్రీనివాస్, రమేష్, విజయ్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాను కలిసిన శివకుమార్‌గౌడ్

**బచ్చన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త :**



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కోడూరు శివకుమార్‌గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా బచ్చన్నపేట మండలంలోని కోన్నే గ్రామంలో మినలాపురం హనుమంతరావు పంతులుచే నిర్వహించే శ్రీ రుద్ర సహిత శత చండీయాగ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఈ నెల 10తేదిన పూర్ణాహుతి ఆశీర్వచనంతో పాటుగా అన్నదాన కార్యక్రమానికి హాజరవుతానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లగసిద్ధి రాములు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో 9వ వార్డు 10 వార్డు ప్రాంతాల్లో 5 రోజులుగా నల్లాలు రాకపోవడం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు. 9 వార్డు, 10 వార్డులో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ 9 వార్డు 10 వార్డు ప్రాంతాల్లో 5 రోజులుగా నల్లాలు రాకపోవడంతో ప్రజలు ఇబ్బంది ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. ప్రజలు మోహం, స్నానం చేయడానికి కూడా నీళ్ల లేనటువంటి పరిస్థితి ఉందన్నారు, 10 వార్డు 9 వార్డు లో 3 బోరింగ్ లు ఉన్నాయి ఇందులో 2 బోరింగ్ లు పాడైపోయిన ఈ విషయం 5



నెలల నుండి మున్సిపాలిటీ అధికారులకు చెప్పిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈరోజు వరకు కూడా వాటిని రిపేర్ చేసిన పరిస్థితి లేదన్నారు, ఐదు రోజుల నుండి నీళ్ల రాకపోవడం వల్ల ఇబ్బందులు పడుతుంటే ప్రత్యామ్నాయ మార్గాలు చూపాల్సినటువంటి మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. పైపులైన్లు పగిలి నల్లాలు రావడంలేదని చెప్తున్నా మున్సిపాలిటీ అధికారులు, ట్యాంకర్లతో నైనా మంచినీటి సౌకర్యాలు ప్రజలకు అందించే ప్రయత్నం చేయాలని కోరారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి రేపటి లోపు నల్లాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరిపడా చేయాలని, పాడైపోయిన బోరింగ్ లను బాగు చేయాలని లేకపోతే, వార్డు ప్రజలను ఐక్యం చేసి మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు, ఇప్ప సతీష్, తెలకపల్లి లక్ష్మీనారాయణ, వార్డ్ ప్రజలు, కొలువుల రజిత, ఇప్ప రజిత, ఎద్ల మణెమ్మ, సుమిత్ర, కీర్తన, పుట్ట భూలక్ష్మి, భూమిక, వనిత, జహీరాబేగం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగ పరుచుకోవాలి

నల్లబెల్లి, జనవరి 7, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలను బాలింతలు గర్భిణీ స్త్రీలు చిన్నారి బాలబాలికలు సద్వినియోగం పరుచుకోవాలని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ ఉప సర్పంచ్ గుమ్మడి వేణు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బుధవారం అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు గర్భిణీ స్త్రీలకు చిన్నారి



బాలబాలికలకు దుస్తులతోపాటు పౌష్టికరమైన ఆహారానికి సంబంధించిన పదార్థాలను సర్పంచ్ ఉప సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి ప్రకాష్ మాట్లాడుతూ.. బాల్య దశ నుండే చిన్నారులు బలవర్ధకమైన పౌష్టికరమైన ఆహారం తింటేనే ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించొచ్చని ఆమె సూచించారు. బాలామృతం చిన్నారులకు ఆరోగ్య అమృతం అని ఆమె తెలిపారు అంగన్వాడి సూపర్వైజర్ అరుణ అంగన్వాడి టీచర్ సట్ల సునీత. చిన్నారులు బాలింతలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

నల్లబెల్లి, జనవరి 7, ప్రభాతవార్త

మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన బసరి స్రవంతి తోపాటు భూక్య అరుణ అనే ఇద్దరు అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు అజ్మీర తిరుపతి క్లస్టర్ ఇంచార్జ్ మామిండ్ల.రాజిరెడ్డి మాట్లాడుతూ. అనారోగ్య భారీ ఇబ్బంది పడుతున్న అభాగ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ



నిధి నుండి ఆర్థిక సాయం అందించి చేయూతనివ్వడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రావడానికి సహాయ సహకారాలు అందించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు గాదె కరుణాకర్ మంద.లింగారెడ్డి.అంబరగొండ రాజు. గద్దల సురేష్.బయ్య కుమార్.గాదె మహేందర్.నందేనరి బాలరాజు. తూముల రవి. కొడగాని.ఉపేందర్. ఎలకపల్లి మధు.గుర్రం వినీత్.రమణ. మల్లారెడ్డి.రమేష్. రాములు. చింటూ. రాజు, సారంగపాణి. విజేందర్.తదితరులు పాల్గొన్నారు.

# గాలి కాలుష్యంపై డీపీవో సీరియస్

## -వార్త కథనానికి స్పందన

చెన్నారావుపేట, జనవరి 7, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో జరుగుతున్న గాలి కాలుష్యంపై జిల్లా పంచాయతీ అధికారిని కల్పన ఆరా తీసి సీరియస్ అయినట్లు సమాచారం. గ్రామంలోని ఒకటవ వార్డులో పాప దాల తయారీతో గాలి కాలుష్యం అవుతుందంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే కాగా ఇదే విషయంపై వార్త దినపత్రికలో బుధవారం కథనం వెలువడింది. దీనిపై డీపీవో స్పందిస్తూ ఆరా తీస్తున్నట్లు సమాచారం అందింది. కాగా స్థానికులకు ఎలాంటి ఇబ్బంది జరిగినా చర్యలు తప్పవ న్నారు. నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడటం ఎంతో ముఖ్యమన్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యక్తి నిబంధనలు పాటించాలన్నారు. లేని



07 Jan 2026 - Page 3

పాపడాల తయారీతో గాలి కాలుష్యం

చెన్నారావుపేట,జనవరి 6,ప్రభాతవార్త

పక్షంలో శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు. కాగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కిషోర్ రక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించారు.అవసరమైన మందులు అందజేశారు.ఈకార్యక్రమంలో ర డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ అప్ప , సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## మేడారం జాతర ప్రత్యేక బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలి

### -డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి



నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

మేడారం సమ్మక్క సారలమ్మల జాతర ప్రత్యేక బస్సులను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి మేడారం జాతర సమ్మక్క సారాలమ్మ తల్లుల దర్శనం కొరకు గద్దెల వరకు బస్సు ను ప్రారంభించారు. ప్రయాణికుల సంఖ్యను బట్టి నర్సంపేట బస్టాండ్ నుండి బస్సులను నడిపిస్తామని ఆమె తెలియజేసారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, గ్యారేజ్ సిబ్బంది డిపో ఉద్యోగులు, మేడారం జాతర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాసంగి పంటకు నీటిని తక్షణమే విడుదల చేయాలి




నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

మాదన్నపేట దుబ్బ కాలువ తూము వద్ద బుంగపడ్డ మరమ్మత్తు పనులను త్వరగా పూర్తిచేసి రైతులకు యాసంగి పంట కొరకు నీటిని తక్షణమే విడుదల చేసేలా నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు)జిల్లా నాయకులు కొత్తకొండ రాజమౌళి ,ఏఐకేఎఫ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం ,మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య డిమాండ్ చేశారు. బుధవారం మాదన్నపేట దుబ్బ తూము వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు నారు పోసుకునే అదును దాటిపోతున్నందున రైతుల్లో ఆందోళన ప్రారంభమైందని ,ఈ పనులను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి దుబ్బకాలువ నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు .వానాకాలం పంట కూడా రైతులకు అకాల వర్షాల వల్ల తీవ్ర నష్టాలను మిగిల్చిందని ,యాసంగి పంటకైన సమయానికి అనుకూలంగా నీటిని విడుదల చేస్తే రైతులకు కొంత మేలు జరుగుతుందన్నారు .

## రేపు సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త



సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను రేపు(శుక్రవారం) నిర్వహించ నున్నట్లు శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి నర్సంపేట కన్వీనర్ చామంతి నందకిషోర్ తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి నర్సంపేట పట్టణం యందు శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలలో భాగంగా భారతదేశ నలుమూలల స్వామివారి దివ్యమంగళ స్వరూప దర్శనం మోసగుచు వరంగల్ జిల్లాలో నర్సంపేటకు చేరుకోగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి పురవీధుల గుండా రథం పాదయాత్రగా గొప్ప ఊరేగింపుతో పాకాల సెంటర్, తిరుగు ప్రయాణంఅమరవీరుల స్థూపం సాయంత్రం 7 గంటల వరకి ముగింపు దర్శనం జరుగును అని సమస్త భక్తులు ప్రజలు దర్శనం చేసుకోవాలని తెలిపారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన
# జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ కోటరాజు బాబు

చిట్యాల, జనవరి 7 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని గ్రంథాలయాన్నిజిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజు బాబు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. గ్రంథాలయంలో వసతులు, పాఠ్యపుస్తకాలు ,దినపత్రికలు పాఠకులకు కావలసిన పుస్తకాలు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, సర్పంచ్ తొటం లక్ష్మి తృ. ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ లు గ్రంథాలయ నికి భవనం లేకపోవడంతో గ్రామపంచాయతీలోనే కొనసాగిస్తున్నట్లు చెప్పారు. దీంతో గ్రామపంచాయతీ నిర్వహణకు ఇబ్బందిగా తలెత్తిందని చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో పక్కా



భవన నిర్మాణాన్ని త్వరలో నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రంథాలయంలో నిరుద్యోగులకు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయ్యే వారి కోసం పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతామని నిరుద్యోగులు యువకులు, విద్యార్థిని ,విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని , విజ్ఞానవంతులై ఉన్నతంగా ఎదగాలని కోరారు. ప్రజాప్రతినిధులతో కలిసి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం తొలిసారిగా గ్రామానికి వచ్చిన గ్రంథాలయ చైర్మన్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రవికుమార్, వార్డు సభ్యులు తొటం నవీన్, నాయకులు కిష్టయ్య, బుర్ర లక్ష్మణ్ గౌడ్ , లైబ్రేరియన్ గంగాధరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




## అధికారులను కలిసిన గిద్దె ముత్తారం సర్పంచ్, గ్రామస్తులు

చిట్యాల, జనవరి 7 ప్రభాతవార్త :



మండలంలోని గిద్దె ముత్తారం గ్రామ సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్, ఉప సర్పంచ్ సునావత్ సమ్మయ్య , మాజీ జెడ్పిటిసి ఒరం సమ్మయ్య లు మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీ ఓ రామకృష్ణ లను మర్యాదపూర్వకంగా కలిసి, గ్రామాలలో నెలకొన్న సమస్యలను వివరించారు. అనంతరం వేరువేరుగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారి వెంట కాంగ్రెస్ మండల నాయకులు రమణ, యూత్ అధ్యక్షుడు రంజిత్ గ్రామస్తులు ఉన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సంకల్ప్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

భూపాలపల్లి టౌన్, జనవరి 07, ప్రభాతవార్త:



క్రియేటివ్ కరాటే అకాడమీ బుధవారం వరకాలలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సంకల్ప్ ప్రైమ్ స్కూల్ విద్యార్థులు రెండు బంగారు పతకాలు, ఐదు వెండి పతకాలు, రెండు రజత పతకాలు సాధించారు. ఇందులో భాగంగా అద్వైత, ఆద్య బంగారు పతకాలు, ఆద్రిక, సుహాల్, అనుగ్నశ్రీ, చైత్రిక, కౌశల్ వెండి పతకాలు, అభిసారిక మరియు దర్శన్ రజత పతకాలు సాధించారు. స్కూల్ లో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి పతకాలు సాధించిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్స్ ఏ.ఎస్. మూర్తి, శివనారాయణ, ప్రిన్సిపాల్ భవిత, కరాటే మాస్టర్ దిలీప్ మరియు అధ్యాపక బృందం అభినందించారు..

## భూపాలపల్లి పట్టణ అధ్యక్షులుగా శేఖర్ (నాని)

భూపాలపల్లి, జనవరి 07, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం భూపాలపల్లి పట్టణ అధ్యక్షులుగా శేఖర్ (నాని) నియమించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలిగొండ రాజేంద్రప్రసాద్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ ఆదేశాల మేరకు భూపాలపల్లి పట్టణ అధ్యక్షులుగా శేఖర్ (నాని) నియమించడం జరిగింది ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు.

## గ్రామస్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి
### తిరుమలగిరి సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్

రేగొండ జనవరి 7 ప్రభాతవార్త : వైద్య సిబ్బంది గ్రామస్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తిరుమలగిరి గ్రామ సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్ అన్నారు. బుధవారం గ్రామంలోని పల్లె దవాఖానాలో చిన్నపిల్లలకు టీకాలు, మదన్న బీపీ, షుగర్ పేషెంట్లకు పరీక్షల నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్ కు వైద్య సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. అనంతరం సర్పంచ్ సుదర్శన్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయసున్న వ్యక్తులు ఎన్సిడి చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ అయినా బిపి, షుగర్ పేషంట్లకు సకాలంలో మందులు పంపిణీ చేస్తున్నందున వైద్య సిబ్బందికి సర్పంచ్ సుదర్శన్ అభినందనలు తెలిపారు. గ్రామ ప్రజలకు ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్య సిబ్బంది డాక్టర్ పి మధుకర్, ఏఎన్ఎం సదాలక్ష్మి తృ, ఆశా వర్కర్లు వజ్ర, స్వప్న, సుమలత, వనిత, పంచాయతీ కార్యదర్శి మమత, కారోబార్ రఘుపతి పాల్గొన్నారు.



## కిశోర బాల బాలికలను అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించాలి
### సర్పంచ్ తొటం లక్ష్మి

చిట్యాల, జనవరి 7 ప్రభాతవార్త;



కిశోర బాల బాలికలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించాలని సర్పంచ్ తొటం లక్ష్మి తృ అంతయ్య అన్నారు. మండల కేంద్రంలోని అంగన్ వాడి కేంద్రాల్లో జరిగిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కిశోర బాల బాలికలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ జయప్రద, టీచర్లు భాగ్యలక్ష్మి తృ, జ్యోతి, సంధ్య రాణి తదితరులు సర్పంచ్ తొటం లక్ష్మి తృ, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు తొటం నవీన్, మైదాన్ శ్రావ్య లకు ఘనంగా శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు , అంగన్వాడి ఆయాలు, తల్లులు కిశోర బాలబాలికలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్‌ను అందజేసిన రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్

భూపాలపల్లి టౌన్, జనవరి 07, ప్రభాతవార్త: రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని గొర్లవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బుధవారం ఫర్నిచర్ అందించారు.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు అనిత అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ పాల్గొన్నారు.. వారు మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తూ విద్యార్థుల ప్రగతికి తోడ్పాటు అందిస్తున్నారని వివిధ పాఠశాలలో డ్యూయల్ డెస్క్ బెంచీలు సైన్స్ లాబరేటరీ మెటీరియల్ స్పోర్ట్స్ మెటీరియల్, స్కూలుకు అవసరమైన ఫర్నిచర్ అందించి ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కృషి చేస్తూ పరోక్షంగా విద్యార్థుల ప్రగతికి సహకారాన్ని అందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని వారి సేవలు మరిన్ని



పాఠశాలలకు విస్తరించాలని దానికి సంబంధించిన పరిపాలన అనుమతులు ఇవ్వడంలో సహకారం అందిస్తానని తెలియజేశారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ రిసోర్స్ మోబిలైజేషన్ డైరెక్టర్ లీల సుజిత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి జరగాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమని ఎంపిక చేసిన పాఠశాలలో విద్యార్థుల ప్రగతికి తోడ్పడే విధంగా తాము గొర్లవేడు ఉన్నత పాఠశాలకు ఫర్నిచర్ అందించామని భవిష్యత్తులో దూరప్రాంతాల నుంచి పాఠశాలలకు వస్తున్న విద్యార్థుల కోసం సైకిల్స్ అందజేస్తామని రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని తద్వారా తమ కుటుంబానికి మంచి పేరు తేవాలని అలాగే చదువుతున్న పాఠశాలకు తమ చుట్టూ ఉన్న సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఎదగాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందల లావణ్య, ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ భాస్కర్, ఏ ఎం ఓ పింగిలి జయపాల్ రెడ్డి, సీఎమ్ఓ రమేష్, ఆర్డిటి రీజినల్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు సుబాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వంశీ, కుమారస్వామి శంకర్రావు, వాసుదేవ్, నవనీత్, మాలతి, రియాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

## న్యాయవాది జగదీశ్వర్ మాతృమూర్తి మృతి
### పరామర్శించిన ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్

చిట్యాల, జనవరి 7 ప్రభాతవార్త:



మండలంలోనిచల్లగరిగ గ్రామానికి చెందిన న్యాయవాది జగదీశ్వర్ తల్లి గంగిశెట్టి భాగ్యలక్ష్మి తృ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న జగదీశ్వర్ చిన్ననాటి స్నేహితుడు, ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత కనుకుంట్ల చంద్రబోస్ బుధవారం స్వగ్రామమైన చల్లగరిగకు చేరుకొని మిత్రుడైన జగదీశ్వర్ ను అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. భాగ్యలక్ష్మి తృ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఒకే గ్రామానికి చెందిన వ్యక్తులుగా, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆ కుటుంబానికి కొండంత అండగా ఉంటానని చంద్ర బోస్ భరోసా ఇచ్చారు. ఆయన వెంట గ్రామస్తులు ఉన్నారు.

# రాజ్యాంగ హక్కులను అపహాస్యం చేస్తున్న బీజెపి

**-ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులు ఐక్యం కావాలి**

**-మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి**



**మహబూబాబాద్ టౌన్, జనవరి 7, ప్రభాతవార్త:** భారతదేశ కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను అపహాస్యం చేస్తుందని మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని లయన్స్ భవన్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు చీలిపోయి బలహీన పడడం వలనే దేశంలో మతోన్మాదులు పెరిగిపోయారని కేంద్రలో మోడీ ప్రభుత్వం దేశంలోని రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రశ్నించే గొంతులకు అణిచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని, ఎర్రజెండా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని కమ్యూనిస్టులు విడిపోవడం, విచ్చిన్నంతో దేశంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులు ఐక్యం కావాలన్నారు. ఈ నెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ జాతీయ శతవాసికోత్సవాల ముగింపు ఉత్సవాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అజయ్‌సారథిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా అటవీ కలప వినియోగించినట్లు ఆరోపణలు



**బయ్యారం, జనవరి 7, ప్రభాతవార్త:** బయ్యారం మండలంలోని కొత్తపేట గంధంపల్లి పరిధిలో ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారి పక్కనే ఓ గృహనిర్మాణదారుడు తన ఇంటి నిర్మాణం కోసం ఓ బిల్డర్‌కు కాంట్రాక్టు ఇవ్వగా ఆ ఇంటిని నిర్మించే సందర్భంలో సదరు బిల్డర్ స్లాబ్ నిర్మాణంలో సెంట్రింగ్ పనుల కోసం ఎటువంటి అనుమతులు లేని ఫారెస్ట్ కలప ఇతర ప్రాంతాల నుండి మూడు ట్రాక్టర్‌లలో అడవిలోని పచ్చికలపను బిల్డర్ నిర్మాణ ప్రాంతానికి ఈ నెల 5న రాత్రి తీసుకరావడంతో 6న మండలంలోని ముగ్గురు పత్రికా విలేకరుల ముసుగులో ఆ ప్రాంతానికి వెళ్లి బిల్డర్‌ను బ్లాక్‌మెయిల్ చేసి వారి నుండి 18వేలు వసూలు చేసినట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. అటవీశాఖ అనుమతులు లేకుండా కలపను తరలించి బిల్డర్ నిర్మాణం చేపట్టడంతో దానిని సాకుగా తీసుకొని ఈ పనిచేసినట్లు సమాచారం. అనుమతుల విషయం సంబందిత అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి. అలా కాకుండా ఏ అధికారంతో బిల్డర్ నుండి డబ్బులు తీసుకోవడం సెటిల్‌మెంట్ చేస్తామని చెప్పడం ఏంటని ఈ సంఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై ఫారెస్ట్ అధికారి సువర్చలను వివరణ కోరగా వేరు ప్రాంతం నుండి బిల్డర్ గృహ నిర్మాణానికి కలప తరలించే అనుమతులు మావద్ద తీసుకోలేదని అలా ఎవరైనా అనుమతులు లేకుండా కలపను మండలానికి తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సంబందిత శాఖలో ఎవరైనా తలదూర్చి సెటిల్‌మెంట్‌లకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

## గార్లలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి

**గార్ల, జనవరి 7, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాలోని గార్లలో పర్యటించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల అమెరికాలోని కాలిఫోర్నియాలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గార్ల మీసేవ కేంద్ర నిర్వహకుడు నాగేశ్వరరావు కూతురు మేఘన, ముల్కనూర్ ఉపసర్పంచ్ కోటేశ్వర రావు కూతురు భావన మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి మరణించిన వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె వెంట మాజీ జెడ్పి చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, రాధకృష్ణ, రమేష్, ఉమేష్, మన్యు ప్యాట్నీ, శ్రీనివాసరెడ్డి, చంటి తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారంలో అనుమతుల్లేకుండా మట్టి తోలకాలు

**బయ్యారం, జనవరి 7, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలకేంద్రంలో అధికారుల నుండి ఎటువంటి మట్టి అనుమతులు లేకుండానే మట్టి విక్రయదారులు మట్టిని తరలిస్తూ పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. మండలకేంద్రంలో కొంతమంది పెత్తాళ్లగడ్డ రోడ్డు నుండి మహాదేవుని గుడి ప్రాంతం నుండి మట్టిని పదుల సంఖ్యలో ట్రాక్టర్‌ల సహాయంతో మండలకేంద్రంలో బయ్యారం బస్టాండ్ సెంటర్ సమీపంలో ఓ ప్రైవేట్ పాఠశాలకు, ఇతర నిర్మాణాలకు తరలిస్తున్నారు. దీనిపై మండల తహశీల్దారు నాగరాజును వివరణ కోరగా మండలంలో ఎటువంటి మట్టి అనుమతులు ఇవ్వలేదని, ఎవరైనా అనుమతులు లేకుండా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్, వైజ్ఞానిక సదస్సులో జయ్యారం విద్యార్థి ప్రదర్శన

**చిన్నగూడూరు, జనవరి 7, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి ఇన్స్‌ఫైర్, వైజ్ఞానిక సదస్సులో జయ్యారం పాఠశాలకు విద్యార్థి రాఘవ పర్యవేక్షకుడు ఎం.డి ఫిరోజ్ ఖాన్ మార్గదర్శకత్వంలో రూపొందించిన ప్రాజెక్టును ప్రదర్శించాడు. భవన నిర్మాణ పనిచేసే కార్మికులు అకస్మాత్తుగా కిందపడే సమయంలో వారి కదలికలను సెన్సార్ల ద్వారా గమనించి వెంటనే ఒక ఎయిర్‌బ్యాగ్‌ను విస్తరింపజేసే విధంగా ఈ పరికరం పనిచేస్తుంది. దీనివల్ల కిందపడే సమయంలో కార్మికులపై పడే దెబ్బ తీవ్రత తగ్గి ప్రమాదం తక్కువగా ఉండి వారి ప్రాణాలు రక్షించబడే అవకాశం ఉంటుంది. ఈ వినూత్న ఆవిష్కరణను రాష్ట్రస్థాయి సదస్సులో ప్రదర్శించడం ద్వారా విద్యార్థి రాఘవ పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా జయ్యారం పాఠశాల ప్రధానోపాద్యాయురాలు ఎం.ఉషశ్రీ, పాఠశాల ఉపాద్యాయ బృందం విద్యార్థిని, పర్యవేక్షకున్ని అభినందించారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో ఏవో తిరుపతిరెడ్డి తనిఖీ

**మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 7, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ పట్టణంలోని పలు ఫెర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని లక్ష్మిప్రసన్న ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసీడ్స్, కిసాన్ అగ్రిమాల్, తెలంగాన ఏజెన్సీస్, బాలాజీ అగ్రిమాల్ ఎరువులు, పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందులకు సంబందించిన పత్రాలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై తిరుపతి

**బయ్యారం, జనవరి 7, ప్రభాతవార్త:**



బయ్యారం మండల పిఆర్‌టియు అధ్యక్షులు మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో పిఆర్‌టియు క్యాలెండర్‌ను బయ్యారం ఎస్సై తిరుపతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాద్యాయుల సమస్యలను తీర్చే ఏకైక సంఘం పిఆర్టియు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు గాయత్రి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్, రవి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు సునిత, పల్లవి, సంఘం బాధ్యులు రామారావు, రమేష్, భాస్కర్‌చారి, నర్సింహరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9నుండి మహబూబాబాద్ -మేడారం ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రారంభం

**మహబూబాబాద్ టౌన్, జనవరి 7, ప్రభాతవార్త:**



శ్రీశ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని ఈ నెల 9 నుండి మహబూబాబాద్ ఆర్టీసీ డిపో బస్టాండ్ నుండి మేడారం వరకు బస్సును ప్రారంభించనున్నట్లు డిపో మేనేజర్ వి.కళ్యాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 9న 6గంటలకు బయలుదేరిన బస్సు 9.30గంటల వరకు మేడారం చేరుకొని మరల సాయంత్రం 4గంటలకు బయలుదేరి 7.30గంటలకు మహబూబాబాద్‌కు చేరుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం పెద్దలకు రూ.260/-, పిల్లలకు 160/- టికెట్ ఉంటుందని, మహాలక్ష్మి లకు(ఆడవారికి) ఆధార్‌కార్డు ద్వారా ఉచిత ప్రయాణానికి అనుమతి ఉంటుందని తెలిపారు. ప్రైవేట్ వాహనాల ద్వారా ప్రయాణం ప్రమాధకరం, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి సమ్మక్క సారలక్క గద్దెల దగ్గరలో దిగి దర్శనానికి వెళ్లవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకొని, సమ్మక్కసారలమ్మ దైవ దర్శనం చేసుకొని అమ్మవార్ల దైవానుగ్రహం పొందాలని డిపో మేనేజర్ కోరారు.

## పిల్లి సతీష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి

**బయ్యారం, జనవరి 7, ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతికి చెందిన పిల్లి సతీష్ అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. బుధవారం దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ సతీష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. మాజీ జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, బయ్యారం మాజీ పిఏసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, నాయకులు ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, డోలి సత్యనారాయణ, లక్ష్మణ్‌నాయక్, గ్రామ సర్పంచ్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాల బాలికలకు కంటి పరీక్షలు

*ఇనుగుర్తి, జనవరి 7, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండలంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాలలో మంగళవారం నాడు కంటి చూపు పరీక్షలు



నిర్వహించడం జరిగింది. విద్యార్థినుల కంటి చూపు బాగుంటేనే దానిపైనే భవిష్యత్ ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి.జయశ్రీ, వైస్ ప్రిన్సిపల్ ఆర్ ఆశ, 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మెడికల్ ఆఫీసర్స్ శివరాం , సుభాషిణి, ప్రత్యేక కంటి వైద్య నిపుణులు రాజ్ కుమార్, ఎం.సునిల్, ఎ.ఎన్.ఎమ్ సుమలత కంటి పరీక్షలు చేయడం జరిగింది. పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణం.. అభినందనీయం

### తహశీల్దార్ రమేష్ బాబు,ఎస్ఐ మాలోత్ సురేష్

*నర్సింహులపేట,జనవరి07.. ప్రభాతవార్త*

.ఆలయ నిర్మాణం అభినందనీయమని నర్సింహులపేట తహశీల్దార్ రమేష్ బాబు,ఎస్ఐ సురేష్ అన్నారు.నర్సింహులపేట గ్రామ శివారులో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు చలిమల్ల యాదగిరి ఆధ్వర్యంలో శ్రీ



కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా కాంక్రీటు పనులను బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రమేష్ బాబు,ఎస్ఐ మాలోత్ సురేష్ మాట్లాడుతూ..గౌడ సంఘం అధ్యక్షునిగా ఉంటూ తన సొంత ఖర్చులతో ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయం అని కొనియాడారు.ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెదమామూల యాకయ్య,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,ఉప సర్పంచ్ కాస యాకయ్య,వార్డు సభ్యులు కొంపల్లి యాకయ్య,గౌడ సంఘం నాయకులు గండి సురేష్,గంధసిరి రమేష్,గుండగాని వెంకన్న,దుబాకుల వెంకన్న,దోమల యాదగిరి,గుర్రం వెంకన్న,బిఆర్ఎస్ నాయకులు కొండబత్తిని జగదీశ్వర్,నకరకంటి శివప్రసాద్,మద్ది శేఖర్,కల్లెడ రమేష్ తదితరులు ఉన్నారు.

## అధికారుల పర్యవేక్షణలో యూరియా అందుతుంది

### కొమ్ములవంచ సర్పంచ్ పుప్పాల రవీందర్

*నర్సింహులపేట,జనవరి07 ప్రభాతవార్త :*

మండల వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో రైతులందరికీ యూరియా అందుతుందని కొమ్ములవంచ గ్రామ సర్పంచ్ పుప్పాల రవీందర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని రైతుల ందరూ మండల కేంద్రానికి వెళ్లకుండా గ్రామంలోనే రైతులకు యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరడంతో సానుకూలంగా స్పందించిన మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ యూరియా పంపిణీ చేసినట్లు తెలిపారు.ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతులకు యూరియా పంపిణీ చేయడం పట్ల సర్పంచ్ పుప్పాల రవీందర్ తో పాటు గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు.



## మృతుడి కుటుంబానికి అండగా భూక్య శోభన్ బాబు

*ఇనుగుర్తి, జనవరి 7, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ విషయాన్ని తెలుసుకున్న



భూక్య శోభన్ బాబు తన ఫౌండేషన్ తరపున సోమయ్య కుటుంబాన్ని పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలియజేసి 50 కిలోల బియ్యం వితరణ చేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి జనార్ధన్, మెట్టు రాజు, బానోత్ సూర్య, మార్క సారయ్య, మార్క నరేష్, భూక్య రమేష్, మద్దికుంట్ల వెంకన్న, కొంతం శ్రీనివాస్, భూక్య హరిసింగ్, చింతల రమేష్, చింతల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు అనారోగ్యంతో విశ్రాంత ఏఎస్ఐ మృతి

*ఇనుగుర్తి, జనవరి 7, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం కు చెందిన విశ్రాంత ఏఎస్ఐ బైరు మురళి (68) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ క్రమంలో గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఆయన



భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. పోలీస్ డిపార్ట్ మెంట్ లో మురళి చేసిన సేవలను గ్రామస్తులు స్మరించుకున్నారు. పోలీస్ కళాజాత ద్వారా పలు గ్రామాలకు సంబందించిన ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి నాటకాల రూపంలో ఆయన చేసిన ప్రదర్శనలు గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల కార్యక్రమంలో ఆయన కూతురు లావణ్య తన తండ్రికి తలకొరివి పెట్టింది. తండ్రి అంత్యక్రియలను చేస్తున్న కూతురులను చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన శ్రేయోభిలాషులు, స్నేహితులు పాడె మోసి అంత్యక్రియలలో పాల్గొన్నారు.

## పాఠశాల బోర్డు పెట్టేసారు

*గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త*

ఆ పాఠశాల వద్ద నిర్లక్ష్యంగా వదిలేసిన నేమ్ బోర్డు ఎట్టకేలకు ఉపయోగంలోకి వచ్చేసింది. మండలంలోని మచ్చర్ల ఉన్నత పాఠశాల వద్ద కొన్ని మాసాలుగా పట్టించుకోకుండా అలాగే పక్కన ఉంచిన పాఠశాల నేమ్ బోర్డు వ్యవహారానికి సంబంధించి 'ఈ బోర్డు ఇలాగే ఉంటుందా?!' అన్న శీర్షికన బుధవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎమ్మీఓ రవికుమార్ నేమ్ బోర్డును సరైన రీతిలో సెట్ చేయాలని ఆదేశించడంతో ఆ దిశగా చర్యలు చేపట్టారు. ప్రైమరీ స్కూల్ గేటు వద్ద నిరుపయోగంగా పడి ఉన్న బోర్డును హైస్కూల్ గేటు ఉన్న వైపుకు తరలించి అక్కడ అమర్చి అందరికి కనబడేలా ఏర్పాటు చేసారు.




# తొర్రూరు వార్త

## వట్టెవాగు జాతరలో అభివృద్ధి పనులు

### రూ.39 లక్షలు మంజూరు చేసిన ఐటిడిఎ

*గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త*

రెండు దశాబ్దాలుగా మండలంలో వైభవంగా కొనసాగుతున్న వట్టెవాగు జాతర ప్రాంగణంలో ఎట్టకేలకు ప్రభుత్వ పరంగా అభివృద్ధి పనులకు మోక్షం లభించింది. ఈనెల 28 నుండి మహాజాతర నిర్వహణకు ఏర్పాట్లకు జాతర నిర్వహణ కమిటీలు ఒకవైపు పనులకు శ్రీకారం చుడుతున్న సమయంలోనే ప్రభుత్వ పరంగా మంజూరైన పనులను కూడా బుధవారం ప్రారంభించారు. మేడారం మహాజాతరకు అనుబంధంగా ఇక్కడ నిర్వహించే వట్టెవాగు జాతరకు కూడా భక్తులు పెద్దెత్తున తరలివస్తారు. జాతర సమయంలో అటవీప్రాంతమంతా జనారణ్యంగా మారిపోతుంది. అయితే ఇన్నేళ్లుగా జాతర నిర్వహణకు కమిటీల ఆధ్వర్యంలో విరాళాల రూపంలో సమకూర్చుకునే నిధులతోనే నిర్వహణ భారంతో జాతర నిర్వహిస్తూ వస్తున్నారు. పలు సందర్భాల్లో తమ జాతర అభివృద్ధికి నిధులు ఇప్పించాలంటూ మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలకు జాతర నిర్వహణ కమిటీలు విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నాయి. ఈ క్రమంలో వీరందరి ప్రయత్నాల నేపథ్యంలో ఐటిడిఎ ద్వారా వట్టెవాగు జాతరలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.39.40 లక్షలు మంజూరు చేసారు. ఇందులో భక్తుల కొరకు జాతర ప్రాంగణంలో రూ.20 లక్షలతో రెండు షెడ్లు నిర్మాణం, రూ.1.40 లక్షలతో బోర్‌వెల్ నిర్మాణం, రూ.3 లక్షలతో మంచినీటి సౌకర్యాల కల్పనకు ట్యాంకు నిర్మాణం, పైపులైన్ నిర్మాణం, రూ.15 లక్షలతో గద్దెల ప్రాంగణం చుట్టూ గ్రిల్స్ నిర్మాణానికి మంజూరు ఇస్తూ



ఉత్తర్వులు జారీ చేసారు. ఐటిడిఎ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈ పనుల పర్యవేక్షణ జరగనుంది. కాగా బుధవారం కొన్ని పనులకు శ్రీకారం చుట్టారు. గద్దెల చట్టు గ్రిల్స్ నిర్మాణం, పైప్‌లైన్ నిర్మాణాల కొరకు కందకాలు తీయించారు. పివిసి పైపులు తరలించారు. మంజూరైన అభివృద్ధి పనులు జాతర ప్రారంభం నాటికి పూర్తి చేయడం జరుగుతుందని ఐటిడిఎ ఎఇ శోభన్ తెలిపారు. మంచినీటి సౌకర్యం కొరకు జాతర ప్రాంతానికి పక్కనుండే ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు అనుసంధానం చేస్తూ జాతర ప్రాంగణంలోకి పైపులైన్ ఏర్పాటు చేసి నీటి నిల్వ కోసం పదడుగుల ఎత్తు మినీ వాటర్ ట్యాంకు నిర్మించనున్నట్లు ఎఇ తెలిపారు. ఇదిలా ఉండగా జాతర ప్రాంగణంలో అభివృద్ధి పనులకు ఐటిడిఎ ద్వారా రూ.39 లక్షలు మంజూరు కావడం పట్ల పూజారుల కమిటీ, జాతర కమిటీల అధ్యక్షులు దారం సిద్దు, కారం లక్ష్మయ్యలతో పాటు రెండు కమిటీల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కూడా మరో రూ.14 లక్షలు మంజూరు కానున్నాయని, దానికి సంబంధించి కూడా త్వరలో ఉత్తర్వులు జారీ అవుతాయని వారు తెలిపారు.



## ఆరు విడుతల డీ.ఏ ల బకాయిలను చెల్లించాలి .డి టి ఎఫ్

**కొత్తగూడ జనవరి 07 ప్రభాతవార్త :**

ఆరు విడుతల డీ.ఏ ల బకాయిలను చెల్లించాలని డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ అన్నారు.బుధవారం మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయం వద్ద మండల విద్యాధికారి గుమ్మడి. లక్ష్మీ  ృనారాయణ, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ డైరీ గోడపత్రిక టేబుల్ క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉన్నతమైన ఆలోచనలు కలిగి సామాజిక అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు. నెల్లుట్ల. భాస్కర్ డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభ్నుత్వ వద్ద బకాయిగా ఉన్న ఆరు విడుతల దినసరీ భత్యాన్ని డీ ఏ విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను తెప్పించుకొని, పి ఆర్ సి ని అమలు చేయాలని, రిటైర్ ఉపాధ్యాయులకు బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. విష్ణువర్ధన్ రావు ప్రధానోపాధ్యాయులు, చాట్ల. పొట్టయ్య మండల అధ్యక్షులు వాసం. ప్రభాకర్ మండల ప్రధాన కార్యదర్శి మండల కమిటీ సభ్యులు ఎన్. సుమన్, డి. సుధాకర్, ఏ. కోటేశ్వర్, డి.సరస్వతి, ఈ.ప్రమీల, ఏం. సూరయ్య, టి .బిక్షపతి, బి.రమేష్, యాప. బ్రహ్మయ్య, ఎం రవి, డి .లక్ష ్మణ్ మరియు బి. వెంకన్న ఓ. సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ టి యు టి ఎఫ్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**గంగారం జనవరి 07ప్రభాతవార్త**

గంగారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ డైరీని గంగారం ఏం ఈ ఓ ఏ.రమాదేవి



చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో టిఎస్ యు టి ఎఫ్ గంగారం మండల అధ్యక్షులు బత్తుల శ్రీను ఏహెచ్ఎస్ బాలికల పీజీ హెచ్, ఏం కాంతారావు, కోమాట్లగూడెం హెచ్ ఏం శ్రీకళ, కెజిబివి ఎస్ ఓ జు.సుజాత, వీరాస్వామి, ఉపాధ్యాయులు తీ.లలితా దేవి, సుజాత,జు. అనూష, బి.అరుణ, షబానా, నర్స య్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## యాప కిరణ్ కుటుంబాన్ని పరామర్శించిన బడే నాగజ్యోతి

**గంగారం జనవరి 07ప్రభాతవార్త**

గంగారం మండలం మడగూడ గ్రామానికి చెందిన యాప కిరణ్ ఇల్లు శుక్రవా్రం విద్యుత్ షార్ట్ సర్కిట్ తో పూర్తిగా కలిపోయి ఆర్థిక ఇబ్బందిలో ఉన్న కుటుంబానికి గంగారం ములుగు నియోజక వర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి బుధవారం యాప కిరణ్ కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించి నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమం లో గంగారం మండలం అధ్యక్షులు ఈర్ప సూరయ్య, కొత్తగూడ మండలం అధ్యక్షులు వేణు జిల్లా నాయకుడు ఈసం సమ్మయ్య, గంగారం బిఆర్ ఎస్ మండలం ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బాలకృష్ణ, బిఆర్ ఎస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దాలి

**కేసముద్రం, జనవరి 7, ప్రభాతవా**

వ్తిద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దాలని కేసముద్రం ఎంఈఓ కాలేరు యాదగిరి అన్నారు.మండలంలోని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని16 పాఠశాలలకు బుధవారం కాంప్లెక్స్ హెచ్ ఎం కోట కనకయ్య



ఎఫ్ ఎల్ ఎస్, మాక్ టెస్ట్ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిధిలోని ప్రతి పాఠశాలకు మెటీరియల్ అందజే యడం మంచి పరిణామం అని, మెటీరియల్ ను ప్రతి ఉపాధ్యాయుడు వినియోగించుకొని విద్యార్థులను అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో తాళ్ళపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య, అసిస్టెంట్ సెక్రెటరీ గోపాల శ్రీధర్, యుపిఎస్ బేరువాడ హెచ్ ఎం భీరం జనార్దన్ రెడ్డి, అన్నారం హెచ్ ఎం బత్తుల శ్రీధర్, నాగనబోయిన వెంకటేశ్వర్లు, రాజు, రామారావు ,అశోక్, భాస్కర్ ,రఫీ ,రణదీప్, సువర్ణ,కరుణ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**కేసముద్రం, జనవరి 7, ప్రభాతవా**

జెడ్ పి హెచ్ ఎస్ కేసముద్రం స్టేషన్ పాఠశాల విద్యార్థులు బానోత్ విష్ణు, గుగులోత్ ఆర్యన్, బాదావత్ చరణ్, జాటోత్ శివరాం, భూక్య శ్రీరామ్ లు ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల



వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ కొమ్ము రాజేందర్ తెలిపారు. గతంలో విష్ణు రెండుసార్లు జాతీయస్థాయిలో అలాగే సాయిరాం ఒకసారి జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను హెచ్ ఎం బందేల రాజు, గంగుల శ్రీనివాస్, ముదిగిరి సదయ్య , నరసింహారెడ్డి, విజయ్ చందర్ మధు, సురేష్, మదన్మోహన్, సత్యనారాయణ, కుమారస్వామి, కల్లూరి శ్రీనివాస్, భద్ర సింగ్,గంధసిరి శ్రీనివాస్, నాగయ్య,కడారి శ్రీనివాస్, కృష్ణవేణి,శ్రీవిద్య జ్యోతి, లక్షి ్మ కుమారి, నీలిమ, సమీనా మరియు,, సీనియర్ క్రీడాకారులు ప్రవీణ్,అఖిల్ సందీప్,సురేష్ లు అభినందించారు.

## ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ

**గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త**

మండలానికి చెందిన వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్లను బుధవారం ఆయా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈమేరకు డిటిఎఫ్ ఆధ్వర్యంలో గూడూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన క్యాలండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మీఓ రవికుమార్, హెచ్ఎంలు సత్యనారాయణ, సుజాత, టిజిఓ జిల్లా అధ్యక్షుడు ఎండి రఫీ, డిటిఎఫ్ భాధ్యులు బోడ దూప్సింగ్, ఇస్లావత్ చందా, ఈసం లక్ష్మయ్య, గుంటి శ్రీనివాస్, గజ్జి మల్లయ్య, హరిశంకర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టిఎస్యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని అయోధ్యాపురం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మీఓ రవికుమార్, దామరవంచ ప్రిన్సిపాల్ రమేష్, సంఘ భాధ్యులు ధనసరి రమేష్, దబ్బగట్ల రమేష్, జి స్వామినాథన్, ఎస్ దేవేందర్, ప్రీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## కొనుగోలు కేంద్రాల ఎత్తివేత 19922 మె.ట.ధాన్యం సేకరణ

**గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త**

మండలంలో ఖరీఫ్‌లో సాగైన ధాన్యం ఖరీదు కొరకు వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను దాదాపు ఎత్తివేసారు. సుమారు రెండు మాసాల పాటు నిర్విరామంగా కొనసాగిన కొనుగోలు కేంద్రాలు ప్రస్తుతం ఖాళీ అయ్యాయి. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా మొత్తం 19922 మెట్రిక్ టన్నుల



(1.99 లక్షల క్వింటాళ్లు) ధాన్యం ఖరీదు చేసి మిల్లులకు తరలించినట్లు అధికారిక సమాచారం. మండలంలో వానాకాలం వరి సాగు విస్తృతంగా చేపట్టగా కోతలు ప్రారంభమైన తర్వాత నవంబర్ రెండవ వారంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అప్పరాజుపల్లి, అయోధ్యాపురం, భూపతిపేట, బొల్లెపెల్లి, గోవిందాపురం, గూడూరు, గుండెంగ, కొల్లాపురం, మట్టెవాడ, తీగలవేణి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా వాటిని ఎత్తివేసే నాటికి 1.01 లక్షల క్వింటాళ్ల ధాన్యం (252551 బస్తాలు) కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు పిఎసిఎస్ వర్గాలు తెలిపాయి. అదేవిధంగా ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని అయోధ్యాపురం, బొద్దుగొండ, గాజులగట్టు, గూడూరు, నాయకపల్లి, వెంగంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన 7 కొనుగోలు కేంద్రాల ద్వారా 53443 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు ఐకెపి అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా గిరిజన సహకార సంస్థ (జిసిసి) ఆధ్వర్యంలో మండలంలోని మచ్చర్ల, సీతానాగారం, లైన్‌తండా, పొనుగోడు, దామరవంచ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా మొత్తం 44762 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు జిసిసి మేనేజర్ తెలిపారు. మొత్తానికి మండలంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నిర్వహణ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని చెప్పవచ్చు.

## చెడు వైపు కాకుండా చదువుపై దృష్టి పెట్టాలి

**గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త**

చెడు వ్యసనాలను దరి చేరనీయకుండా తమ బంగారు భవిశ్యత్తు కొరకు విద్యార్థులు కేవలం చదువుపెనే దృష్టి పెట్టాలని గూడూరు సిఐ జిడి సూర్యప్రకాష్ ఉద్బోధించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సోషల్ మీడియా ద్వారా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని బాలికలను కోరారు. అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని అన్నారు. విద్యార్థినుల భద్రతే లక్ష్యంగా షీ టీంలు పని చేస్తున్నాయని, వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. హెల్ప్ లైన్ నంబర్లు ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థినులు ప్రయాణ సమయంలో టి సేఫ్ యాప్ ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలన్నారు. అదేవిధంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి, ఫోక్సో, మహిళ, బాలల రక్షణ చట్టాల గురించి వివరించారు. సంబంధిత వివరాలతో కూడిన చార్టులను ప్రదర్శించారు. షీ టీం, భరోసా, ఎహెచ్‌టియుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, షీటీం ఎస్ఐ సునంద, ఎస్ఓ సునిత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# బడికి దూరంగా ఒక్క పిల్లవాడు కూడా ఉండకూడదు

## టెక్స్టైల్ పార్క్ కార్మికుల పిల్లలపై జిల్లా విద్యాశాఖ కఠిన చర్యలు

గీసుగొండ ప్రభాతవార్త

గీసుకొండ మండలంలోని టెక్స్టైల్ పార్క్‌లో నివసిస్తున్న కార్మికుల పిల్లలు బడికి దూరంగా ఉండటాన్ని జిల్లా విద్యాశాఖ సీరియస్‌గా తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన "బడి బయట పిల్లలు లేకుండా" ప్రత్యేక సర్వేలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగయ్య నాయుడు సోమవారం టెక్స్టైల్ పార్క్‌ను సందర్శించి పిల్లల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడి యాజమాన్యానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, కార్మికుల పిల్లలందరికీ చదువు అందుబాటులో ఉండేలా వర్క్ సైట్ స్కూల్‌ను వెంటనే ప్రారంభించాలని సూచించారు. అది సాధ్యం కాకపోతే



సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను తప్పనిసరిగా పంపించాల్సిందిగా ఆదేశించారు. ఒక్క పిల్లవాడు కూడా చదువుకు దూరంగా ఉండరాదన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి గొర్రెకుంట జిల్లా ఉన్నత పాఠశాల, ధర్మారం ఉన్నత పాఠశాల, గొర్రెకుంట ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, బోధనా ప్రక్రియ, మౌలిక సదుపాయాలపై సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సుజన్ తేజ, డిసిఈబి సెక్రటరీ కృష్ణమూర్తి, మండల విద్యాధికారి రవీందర్, ధర్మారం హెచ్ఎం సాంబయ్య, సిఆర్పిలు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. బడికి దూరంగా ఉన్న ప్రతి పిల్లవాడిని తిరిగి చదువులోకి తీసుకురావడమే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు.



# అవసరానికి మించి యూరియా వాడొద్దు

## రైతులకు వ్యవసాయ శాఖ సూచన

గీసుకొండ ప్రభాతవార్త.

గీసుకొండ మండలంలోని వంచనగిరి, ఊకల్, కొమ్మల గ్రామాల్లో సహకార సంఘాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. యాసంగి సీజన్‌లో రెండో విడతగా ఎకరాకు ఒక బస్తా చొప్పున యూరియా అందజేయాలని లక్ష్యంగా వ్యవసాయ శాఖ, సహకార శాఖ, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేశాయి. గత వారం రోజులుగా గ్రామాల వారీగా పంటల ఆరోగ్య దీపిక కార్డులపై ముందస్తుగా టోకెన్లు జారీ చేసి, మరుసటి రోజు ఆయా సహకార సంఘాల ద్వారా యూరియాను రైతులకు పంపిణీ చేశారు. ఈ యాసంగి సీజన్‌లో ఇప్పటివరకు మండలంలో మొత్తం 976 మెట్రిక్ టన్నుల యూరియా (21,689 బస్తాలు) పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామానికి శాస్త్రవేత్తల సూచనల మేరకు అవసరానికి తగినంత యూరియా సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. అదే సమయంలో యూరియా రూపంలో నత్రజని ఎరువులను అధికంగా వాడడం వల్ల కలిగే దుష్పరిణామాలను రైతులకు వివరించారు. అవసరానికి మించి యూరియా వాడకాన్ని తగ్గించి, రాబోయే రోజుల్లో గులికల యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ ద్రవరూప నత్రజని ఎరువుల వైపు మారాలని రైతులను ప్రోత్సహించారు. క్యాంపెయిన్ మోడ్లో గత వారం రోజుల్లో సుమారు 12,151 యూరియా బస్తాలను వెంటవెంటనే తెప్పించి రైతులకు అందజేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. పంపిణీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎంపీడీవోతో పాటు వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా కేటాయించిన ఏవోలు పర్యవేక్షించారు.

# గట్టు కింద పల్లె అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలల తనిఖీ

గీసుగొండ ప్రభాతవార్త



రాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని గట్టు కింద పల్లె అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను గ్రామ సర్పంచ్ రడం భరత్ సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, అక్కడ అమలవుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అంగన్వాడీ బాలబాలికలతో స్నేహపూర్వకంగా మమేకమై వారికి ఉత్సాహం నింపుతూ యూనిఫామ్‌లను అందజేశారు. అనంతరం కేంద్రానికి నూతనంగా నిర్మాణంలో ఉన్న భవన పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తదుపరి గట్టు కింద పల్లె ప్రాథమిక పాఠశాలను సందర్శించిన సర్పంచ్, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, విద్యా ప్రమాణాలపై చర్చించారు. పాఠశాలకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే సకాలంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ భవిష్యత్తు చిన్నారుల విద్యాభివృద్ధిలోనే ఉందని, విద్యా రంగానికి గ్రామపంచాయతీ పూర్తి ప్రాధాన్యం ఇస్తూ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా సర్పంచ్ రడం భరత్ పేర్కొన్నారు.

# బాల్య వివాహానికి సహకరించిన అందరు శిక్షార్హులే

మహబూబాబాద్ టౌన్, జనవరి 7, ప్రభాతవార్త:




బాల్య వివాహానికి సహకరించిన ప్రతి ఒక్కరు శిక్షార్హులేనని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.రాజకృష్ణ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఈదులపూసపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్య వివాహ నిషేద చట్టం-2006 ప్రకారం అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21ఏళ్ల నిండకముందే వివాహం చేస్తే రెండేళ్ల కారాగార శిక్ష, రూ.లక్ష జరిమానా ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. సీనియర్ అడ్వకేట్ చెన్న మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరునికి చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098తెలిసి ఉండాలన్నారు. బాల్య వివాహాలు జరిగినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఇతర న్యాయపరమైన సలహాలకై టోల్ ఫ్రీనెంబర్ 15100కు పిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నేతల ఆరోపణలు

## -ధన్వాడ సర్పంచ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్

కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త




అభివృద్ధి చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నేతల ఆరోపణలు చేస్తున్నారని కాటారం మండలంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ..యువతను ఈ సమాజాన్ని ఉద్యోగాల పేరుతో అసత్య ఆరోపణ చేస్తూ దళితుల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాటారం మండల యువజన కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఆరోపించారు. పుట్ట మధు మెప్పు కోసం టిఆర్ఎస్ నాయకులు మా మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్యపై అసత్య నిరాహార ఆరోపణ చేసినారని వారు ఆరోపించారు. ఈ ప్రాంతంలో విద్యా ఉద్యోగాల కొరకు మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి శ్రీధర్ బాబు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో ఇదివరకు శ్రీధర్ బాబు మంత్రిగా ఉన్నప్పుడు జేఎన్టీయూ కళాశాల తీసుకువచ్చి అందులో బోధనేతర సిబ్బందిని ఈ ప్రాంతం వారిని నియమించి జీవనోపాదులు కల్పిస్తే పుట్ట మధు ఎమ్మెల్యే అయిన తర్వాత వారందరినీ తొలగించి ఆ ఉద్యోగాలను అమ్ముకున్న ఘనత టిఆర్ఎస్ నాయకులది, పుట్ట మధుది అని తీవ్రంగా ఆరోపించారు. సమాజ హితం కొరకు రాజకీయాలు చేయలే తప్ప యువతను, వ్యవస్థను పక్క తోవ పట్టించడానికి అభివృద్ధిని అడ్డుకోవడానికి రాజకీయాలు చేయొద్దని హితవు పలుకుతున్నామన్నారు. కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల-సమ్మయ్య చైర్మన్‌గా వచ్చిన తర్వాత రైతులకు అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మార్కెట్ కమిటీ గోడౌన్‌లో నిర్మాణం మార్కెట్ కమిటీ ఆస్తుల పరిరక్షణ రైతులకు మెరుగైన సేవలు అందుతుంటే చూసి ఒర్చుకోలేని టీఆర్ఎస్ నాయకులు వారిపై అసత్య నిరాహార ఆరోపణలు చేయడం నిజంగా సిగ్గుచేటు అని, ఇకనైనా నియోజకవర్గంలో శ్రీధర్ బాబు, వారి సోదరులు శ్రీను బాబు చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి స్వాగతించాలని కానీ మా నాయకుల పైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైన లేనిపోని విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తే ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ సర్పంచ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి విక్రం, బొడ్డు రాజశేఖర్, గంట దేవదాస్, బీరెల్లి మహేష్, సంపత్ రెడ్డి, నిమ్మల సుధాకర్, గణేష్, రాజేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో గ్రామాభివృద్ధికి బాటలు

## -చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి

## -ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో మొదటి గ్రామసభ విజయవంతం

కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



చిదినెపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ ముందు సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన మొదటి గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ ప్రజలు అడిగినటువంటి సమస్యలపై సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో డ్రైనేజీ, వీధిదీపాల సమస్యలకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబుకి విన్నవించి పరిష్కారం చూపిస్తామని తెలియజేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజల సూచనలు సలహాలతో గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిదినేపల్లి పాలకవర్గం ఉప సర్పంచ్ కొర్రల రాజయ్య, వార్డు సభ్యులు కాయిరి పోచమల్లు, సోదారి రజిత-సంతోష్, నగరపు రజనీకాంత్, బౌతు ప్రభాకర్, బౌతు అరుణ-మధుకర్, కాయిరి బాలమ్మ-పోషమల్లు, మంతెన రాజశేఖర్, మురుకుట్ల సుశీల-రాజయ్య, కొడపాక స్వరూప-దేవేందర్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్, గ్రామ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపిటిసి నర్సింగరావు, మాజీ సర్పంచ్ అంతర్గం రాజమౌళి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# భూపాలపల్లి జిల్లాను తీసీవేసే కుట్ర జరుగుతుంది

**వాడల్లో తిరిగితే అధికారుల అలసత్వం కనిపిస్తుంది**

**బస్తీబాటలో మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి**




భూపాలపల్లి, జనవరి07, ప్రభాతవార్త

నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాను కాంగ్రేస్ ప్రభుత్వం తీసీవేసే కుట్ర చేస్తుందని భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 24వ వార్డు కారల్‌మార్స్క్‌కాలనీలో బుధవారం బస్తీబాట కార్యక్రమం పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ మాట్లాడుతూ పట్టణంలో మంచీనీటి సమస్య గతంలో ఏ విధంగా ఉందో ప్రస్తుతం ఎలా ఉందో పట్టణ ప్రజలు గమనించాలని, స్వచ్ఛమైన గోదావరి జలాలలను దూరదృష్టితో ఆలోచించి అమలు చేసిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందన్నారు. చిన్న గ్రామంగా ఉన్న భూపాలపల్లిని ఈ రోజు జిల్లా స్థాయికి చేసి పాలన సులభతరం చేయటం జరిగిందని, భూపాలపల్లి జిల్లాను రద్దు చేయాలని కుట్రలు చేయటం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఇటువంటి ప్రజా విరుద్ద నిర్ణయాలను ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్పాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం 33 జిల్లాలు ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తవుతున్నా, మళ్లీ జిల్లాలపై కొత్త ముచ్చట్లు తీసుకురావటం ఎందుకు అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రేస్ ఆడబిడ్డలకు నెలకు 2500, వృద్దులకు, వితంతువులకు 4000 చొప్పున ఇస్తామని ప్రకటించి ఎందుకు అమలు చేయటం లేదన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం చేయకుండా ఆహంకారంతో, దురహంకార దోరణితో పాలన సాగిస్తే ఈ నియోజక వర్గ ప్రజలు సహించరని అన్నారు. మరి కొంది రోజులలో మున్సిపల్ ఎన్నికలు వస్తున్న క్రమంలో కొంత మంది నాయకులు ఇందిరమ్మ, పెన్షన్ లీస్టల పేరుతో మాయమాటలు చెబుతున్నారని ఆరోపించారు. 24వ వార్డులో సీలింగ్ భూములలో ఇండ్లు కట్టుకున్న పేదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. బిఆర్ఎస్ హయాంలో భూపాలపల్లి పట్టణం ఏ విధంగా అభివృద్ధి జరిగిందో, ఇప్పుడు సమస్యలు ఎలా ఉన్నాయో గమనించాలని కోరారు. ఎక్కడ చూసినా వాడల్లో పనులు జరగటం లేదని, సంబందిత అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం కుమార్‌రెడ్డి, మేకల మల్లేష్, మిర్యాల శ్రీనివాస్, నూనే రాజు తదితరులు పాల్గోన్నారు.

## సురక్ష ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి, జనవరి07, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని సురక్ష ఆసుపత్రికి ఎటువంటి అనుమతులు లేకున్నా గత 30 రోజుల నుండి నడుస్తున్నా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్‌పికే సాగర్ ప్రశ్నించారు. ఎటువంటి అనుమతులు లేకుండా నడుస్తున్న సురక్ష ఆసుపత్రి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా ఎందుకు స్పందించటం లేదన్నారు. సురక్ష ఆసుపత్రి భవనం మున్సిపాలిటి చట్టం 2019 విరుద్దంగా ఎలాంటి సెట్‌బాక్స్ లేకుండా పర్మిషన్ లేకున్నా కట్టడం జరిగిందన్నారు. తెలంగాణ హైకోర్టు సీజ్ చేయాలని ఆదేశాలు ఇచ్చినా ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోకపోవటం పట్ల పట్టణ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిభందనలకు విరుద్దంగా నడుస్తున్న ఆసుపత్రిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు

భూపాలపల్లి, జనవరి07, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించటం జరుగుతుందని ఆ పార్టీ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఈనెల 10న ఉదయం 10.30 గంటలకు పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. గెలపోందిన వారికి మొదటి బహుమతి రూ.5016, రెండవ బహుమతి రూ. 3016, మూడవ బహుమతి రూ. 2016 ఇవ్వటం జరుగుతుందని, మహిళలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.

## ఈనెల 9న జిల్లా స్థాయి అద్లేటిక్స్ పోటీలు

భూపాలపల్లి, జనవరి07, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్లేటిక్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఈనెల 09న పోటీలు నిర్వహించటం జరుగుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో సబ్ జూనియర్స్, జూనియర్స్ విభాగంలో బాలబాలికలకు పలు రకాల పోటీలు నిర్వహించటం జరుగుతుందని, ఉదయం 9 గంటలకు ఆదార్‌కార్డుతో హాజరు కావాలని కోరారు. అండర్ 8 నుండి 16 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ పోటీలలో పాల్గోనేందుకు అర్హత కలిగి ఉంటారని, ఈ పోటీలలో ఎంపికైన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించటం జరుగుతుందని వెల్లడించారు.

## తప్పుడు కుల దృవీకరణ పత్రంపై విచారణ చేపట్టాలి

భూపాలపల్లి, జనవరి 07, ప్రభాతవార్త

తప్పుడు కుల దృవీకరణ పత్రం జారీ విషయంలో సమగ్ర విచారణ చేపట్టాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాటారం మండలం గుండ్రాతిపల్లి గ్రామ సర్పంచ్ తోటపల్లి సావిత్రి అక్రమంగా బీసీ కుల దృవీకరణ పత్రంతో పోటీ చేసి గెలుపొందటం జరిగిందని, తోటపల్లి సావిత్రి బీసీ కులానికి సంబందించిన వారు కాకపోయినా అక్రమంగా రేగొండ తహసీల్దార్ కార్యాలయం నుండి దృవీకరణ పత్రంను పొంది ఎన్నికల్లో పోటీచేయటం జరిగిందన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోరగా రోగొండ మండలం నుండి అక్రమంగా కుల దృవీకరణ పత్రం తీసుకున్నట్లు తెలిసిందన్నారు. ఈ విషయంలో కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టి సంబందిత అధికారులపై చర్య తీసుకోవాలని, అక్రమంగా గెలిచిన తోటపల్లి సావిత్రి ఎన్నికను రద్దు చేసి రెండవ స్థానంలో ఉన్న గోనే ముకుందంను సర్పంచ్‌గా ప్రకటించాలని కోరారు. లేని పక్షంలో తమ పార్టీ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇనుగాల ప్రణయ్‌రాజ్, మోటపోతుల సమ్మయ్య, కొత్త మహేష్, అనిల్, గోనే ముకుందం పాల్గోన్నారు.



## బీసీ సబ్‌ప్లాన్ అమలు చేయాలి

భూపాలపల్లి, జనవరి07, ప్రభాతవార్త




చట్టబద్దమైన బీసీ సబ్‌ప్లాన్ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు రవిపటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అద్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు బీసీ సబ్‌ప్లాన్ అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఎంఆర్‌ఓలకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర జనాబాలో సగానికి పైగా ఉన్న బీసీలకు సామాజిక ఆర్దికంగా ముందుకు రావాలంటే ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని, చట్టపరమైన రక్షణ అత్యవసరమని అన్నారు. బీసీల కోసం కేటాయిస్తున్న నిధుల విషయంలో ప్రభుత్వాలు పారదర్శకంగా ఖర్చు చేయటం లేదని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు ప్రతి బడ్జెట్‌లో 20 వేల కోట్లను కేటాయించాలని కోరారు. ప్రతి మండలంలో బహుజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని, బీసీ విద్యార్థుల కోసం విదేశీ విద్య నిధి పథకంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగాల ప్రణయ్‌రాజ్, మోటపోతుల సమ్మయ్య, కొత్త మహేష్, అనిల్, రొడ్డ శ్రీనివాస్, గోనే ముకుందం పాల్గోన్నారు.

## క్రీడాకారులకు I వ వార్డు సభ్యురాలు కొండపర్తి జ్యోతి-రవి టీ-షర్టుల అందజేత

కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

కాటారం క్రికెట్ టీమ్ సభ్యులకు టీషర్ట్స్ అందజేసిన కాటారం 1 వ వార్డు సభ్యురాలు కొండపర్తి జ్యోతి-రవి వారి మామ కొండపర్తి సమ్మయ్య జ్ఞాపకార్థం బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ చేతుల మీదుగా కాటారం క్రికెట్ జట్టు సభ్యులకు టీషర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఉపాధ్యక్షులు కొండగొర్ల వెంకటస్వామి, గౌని సుధాకర్, క్రికెట్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహముత్తారం, జనవరి 7, ప్రభాతవార్త

మండలంలోని బోర్లగూడెం సబ్ స్టేషన్‌లో కొత్తగా పెడుతున్న 11కేవీ బోర్లగూడెం బ్రేకర్ పని కారణంగా నేడు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల నుండి సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని మహముత్తారం ఏఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని పేర్కోన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం బరిలో మద్దులపల్లి సర్పంచ్ ఎల్లువ సరిత..!

మహదేవపూర్, జనవరి 7, ప్రభాతవార్త



మహదేవపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలుగా మద్దులపల్లి సర్పంచ్ ఎల్లువ సరిత బరిలో ఉంటున్నట్లు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆశీస్సులతో నిరుపేదలు, బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం నిత్యం ప్రజాసేవలో కొనసాగుతానని అన్నారు. మండలంలోని సర్పంచులు తనకు సహకరించి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## కేటీఆర్ వ్యాఖ్యలు ఎవరు క్షమించరు

**-గుగులోతు వెంకట్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,జనవరి7,ప్రభాతవార్త:



ఈ నెల 6న జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన బిఆర్ఎస్ సర్పంచ్‌ల సన్మాన సభలో బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారని వాటిని ఎవరు క్షమించరని టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కేటీఆర్ చిన్నా,పెద్ద తారతమ్యం మరచి పార్లమెంటరీ పక్ష నాయకులు రాహుల్‌గాంధిపై నోటికి ఎంత వస్తే అంత మాట్లాడడం సరైంది కాదన్నారు. కేటీర్‌కు అసలు సర్పంచ్‌లను సన్మానించే అర్హత లేదని గత పదేండ్లలో అనేకమంది సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణం అయ్యాడన్నారు. సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు రాక ఉన్న భూములను అమ్ముకొని రోడ్డున పడ్డారని అన్నారు. మరోక్కసారి గాంధీ కుటుంబంపై ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడితే కేటీఆర్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్రం నుండి ప్రజలే తరిమికొడుతారని అన్నారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని, లేనియెడల తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. పట్టణ ఓబిసిసెల్ అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, చెన్న సీతారాములు, దుర్గేష్, ఎస్.కె గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**హసన్ పర్తి, జనవరి 7, ప్రభాతవార్త.**



హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామ శివారులో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని బుధవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి ఆనవాళ్లు పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ఎంజీఎం కు తరలించారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు 40 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసుకుడై, మతిస్థిమితం లేని స్థితిలో ఉన్నట్లు వారు తెలిపారు. మంగళవారం గ్రామంలో మృతుడు తిరిగినట్లు స్థానికులు తెలిపారు.మృతుడు నలుపు రంగు కలిగే కోలా మొహంతో, నలుపు, తెలుపు రంగు జుట్టును కలిగి ఉన్నట్లు వారు తెలిపారు. మృతుడి ఎడమవైపు చాతిపై పుట్టుమచ్చ , రంగురంగుల గల్లలు గల అంగి, దానిపైన 20 20 స్పోర్ట్స్ అని ఉన్నట్లు వారు గుర్తించారు. కుడి చేతికి ఎరుపు రంగు పూసల దండ, ఎడమ చేయికి నల్లటి దారం ఉన్నట్లు తెలిపారు. మృతుడి కి సంబంధించి పూర్తి సమాచారం నాకై హసన్ పర్తి పోలీసులకు సంబంధించిన ఈ నంబర్లకు చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపాడు. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ 8712685015 ఎస్.ఐ.హసన్‌పర్తి 8712685097 ఇన్స్పెక్టర్ హసన్‌పర్తి 8712685124.

## హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ నగర సమగ్రాభివృద్ధి

**హనుమకొండ బ్యూరో.జనవరి 7**

నగర సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష పై హన్మకొండ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం (ఐ డి ఓ సి)లోని సమావేశ మందిరం లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి, మంత్రి, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి లతో కలిసి వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, వరంగల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాల్వల వ్యవస్థ, పారిశుద్ధం, ఇన్నర్ రింగ్ రోడ్డు, భద్రకాళి మాఢ వీధులు, భద్రకాళి చెరువు పూడికతీత పనులు, రెండు పడక గదుల ఇళ్లు, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, యూరియా, ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రబీ సీజన్ కు సంబంధించి సంసిద్ధత, తదితరు అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి పెండింగ్ లో ఉన్న సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించాలని గృహ నిర్మాణశాఖ ఎండి వి. పి. గౌతమ్ ను ఆదేశించారు. పైలెట్ గా చేపట్టిన గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అలాగే వాటికి చెల్లింపులు చేయాలని, గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాబడిన ఇళ్ల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని హౌసింగ్ ఏం డి ని ఆదేశించారు.

ఏప్రిల్ మాసం లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు. రెండు పడకల గదుల ఇళ్ల (2 బిహెచ్ కె) ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లో ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, స్థానిక ఎమ్మెల్యేల సూచనలను పరిగణనలోకి తీసుకొని పొజిషన్ లో ఉన్న లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలని అన్నారు. ఈనెల 20వ తేదీల్లోగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేసి మౌలిక సదుపాయాలైన మంచి నీటి సౌకర్యం తో పాటు విద్యుత్తు, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలన్నారు. ఒక్కసారి లబ్ధిదారులను ఎంపిక చేశాక, ఎల్ 3, ఎల్ 2 అనే సమస్యలు ఉత్పన్నం కాకూడదని జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో రెండు పడక గదులకు లబ్ధిదారుల ఎంపిక జనవరి 31లోగా పూర్తి చేయాలని కలెక్టర్ల ను ఆదేశించారు. సమన్వయం తో పని చేయాలని తెలిపారు. కాజీపేట బస్టాండ్ స్థలం కోసం రైల్వే శాఖ ప్రతిపాదించిన స్థలం కోసం జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల కలెక్టర్లు రైల్వే ట్రాక్ ల పక్కన ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు.

## మునిసిపల్ పరిధిలో బోగస్ ఓట్లను తొలగించాలి

**సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్**

**పరకాల జనవరి 7 (ప్రభాత వార్త**



)పరకాల మునిసిపల్ పరిధిలో బోగస్ ఓట్లను తొలగించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ కోరారు. బుధవారంసిపిఎం పార్టీ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని 22 వార్డులలో ఉన్న బోగస్ ఓట్లను తొలగించాలని తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. అనంతరం బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల పట్టణంలోని వివిధ వార్డులో వేరువేరు గ్రామాల నుండి ఓట్లు పరకాలకు మార్చడం జరిగిందన్నారు. 22 వార్డుల ఓటర్ లిస్టులను వార్డుల వారిగా పరిశీలించి దొంగ ఓట్లను తొలగించాలని కోరారు. ఓటు వేసే సమయంలో ఆధార్ కార్డు ఉంటేనే ఓటు వేయాలని అప్పుడు వేరే గ్రామం నుండి వచ్చి ఓటు వేసేవారు కనబడతారని అన్నారు.పరకాల పట్టణంలోని రెండో వార్డు లో చనిపోయిన వారిని మరియు వివాహం జరిగి ఐదు సంవత్సరాలు గడుస్తున్న వారి ఓటును తొలగించలేదు వారు ఇక్కడ ఓటు వినియోగించుకుంటున్నారన్నారు. అక్కడ ఓటు వినియోగించుకుంటున్నారని, అలాంటి వారి ఓట్లు వెంటనే తొలగించాలన్నారు. వార్డులో చుట్టుపక్క గ్రామాల ఓట్లు ఉన్నాయన్నారు.తహసీల్దార్ వినతిపత్రం ఇవ్వగానే స్పందించి ఓట్లను తొలగిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్ బొచ్చు ఈశ్వర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పండి

**పరకాల జనవరి 7( ప్రభాత వార్త)**



పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళ కమిటీ అధ్యక్షురాలు గంట కళావతి కోరారు. పరకాల మున్సిపాలిటీలోని 12వ వార్డులో అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల బాకీ కార్డులను బుధవారం బిఆర్ ఎస్ నేతలతో కలిసి పంపిణీ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బాకీ ఉన్న మొత్తాన్ని క్షుప్తంగా వివరిస్తూ ఆమె వార్డులో తిరిగారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తూ, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు వస్తేనే హడావుడి చేస్తుందని, ఎన్నికలు లేకపోతే అసలు పట్టించుకునే దిక్కే లేకుండా పోయిందన్నారు. రేవంత్ రెడ్డికి ఆ పార్టీ నాయకులు మూటలు మోయడం.. సంచులు ఇవ్వడం బాగా అలవాటుగా మారిందన్నారు. అదే మాదిరిగా ఎన్నికల సమయంలో మీ వద్ద వస్తారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని, రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని బేరీజు వేసుకొనే వచ్చే ఎన్నికల్లో ఓటేయాలని వార్డు ప్రజలను కోరారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే పరకాల మున్సిపాలిటీ ప్రజలకు లాభం జరుగుతుందన్నారు. ప్రజలు ఆలోచించి ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో బాలాజీ కోటి, దంచానల గణేష్, కుంటామల్ల లక్ష్మణ్, 12వ వార్డు ఇన్‌చార్జి, దామెర బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ (రాము), చింతం రాజేష్, కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రోక్స్ ను నిర్లక్ష్యం చేస్తే శాశ్వత అంగవైకల్యం

**మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు**



**ప్రభాతవార్త సుబేదారి:**

మెదడు సంబంధిత పక్షవాతం (స్ట్రోక్) అత్యంత ప్రమాదకరమైన వైద్య అత్యవసర పరిస్థితి అని, దీనిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం లేదా శాశ్వత అంగవైకల్యం కలగవచ్చని వరంగల్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు హెచ్చరించారు. స్ట్రోక్ లక్షణాలు కనిపించిన వెంటనే 'గోల్డెన్ అవర్'లో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడటంతో పాటు పూర్తి ఆరోగ్యానికి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.స్ట్రోక్ బాధితులకు వేగవంతమైన మరియు సమగ్ర వైద్యం అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్‌లో 24 గంటల అత్యవసర విభాగం, ప్రత్యేక న్యూరాలజీ బృందం, అధునాతన డయాగ్నస్టిక్ సదుపాయాలు అందుబాటులో ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు.డా. ప్రియాంక, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ మాట్లాడుతూ "స్ట్రోక్ చికిత్సలో 'టైం ఇస్ బ్రెయిన్' అనే సూత్రం అత్యంత ముఖ్యమైనది. మెదడుకు రక్తప్రసరణ నిలిచిన ప్రతి నిమిషం లక్షలాది మెదడు కణాలు నశిస్తాయి. అందుకే లక్షణాలు ప్రారంభమైన తొలి 4.5 గంటల ..'గోల్డెన్ అవర్'..లో ఆసుపత్రికి చేర్చడం అత్యవసరం. మెడికవర్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక థ్రోంబోలిసిస్ చికిత్స ద్వారా రక్తపు గడ్డలను కరిగించి, శాశ్వత అంగవైకల్యం రాకుండా రోగిని రక్షించగలుగుతున్నాం" అని తెలిపారు.డా. దినేష్, కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్ మాట్లాడుతూ "అకస్మాత్తుగా ముఖం ఒకవైపు వంగిపోవడం, చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబడటం, చూపు మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎమర్జెన్సీ విభాగానికి రావాలి. మెడికవర్ హాస్పిటల్స్‌లో 24/7 సి టి, ఎం ఆర్ ఐ స్కానింగ్ సదుపాయాలు, ప్రత్యేక స్ట్రోక్ ఐసీయూ ఉండటం వల్ల వేగవంతమైన నిర్ధారణతో తక్షణ చికిత్స అందించడం సాధ్యమవుతోంది" అని తెలిపారు.స్ట్రోక్ రకాలు:ఇస్కెమిక్ స్ట్రోక్: రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడటం వల్ల మెదడుకు రక్తప్రసరణ తగ్గిపోవడం.హెమరాజిక్ స్ట్రోక్: అధిక రక్తపోటు కారణంగా మెదడులోని రక్తనాళం చిట్లి రక్తస్రావం జరగడం.ముందస్తు జాగ్రత్తలురక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) నియంత్రణలో ఉంచుకోవడంధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటంక్రమం తప్పకుండా వ్యాయామం చేయడంఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడంఈ కార్యక్రమంలో డా. ప్రియాంక (న్యూరాలజిస్ట్), డా. దీపక్ (క్రిటికల్ కేర్), డా. దినేష్ (ఎమర్జెన్సీ మెడిసిన్), డా. శశాంత్ (రేడియాలజిస్ట్)డా. అనిత డి ఎం ఎస్ పాల్గొని, స్ట్రోక్ చికిత్సలో మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ అందిస్తున్న

## కనీసం కుటుంబం కోసమైనా సేంద్రీయ పద్ధతిలో వరి ధాన్యం పండించాలి

**వలిగొండ జనవరి 7 ప్రభాతవార్త :**

ప్రతి రైతు తన కుటుంబం కోసమైనా సేంద్రియ పద్ధతిలో వరి ధాన్యం పండించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణారెడ్డి రైతులకు సూచించారు. బుధవారం వలిగొండ, రామన్నపేట, నార్కట్పల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామంలోవ్యవసాయ క్షేత్రం లో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి రైతు తన సొంత పొలంలో కుటుంబానికి సరిపడా వరి ధాన్యాన్ని సేంద్రీయ పద్ధతిలో పండించి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వరిగడ్డి తగలబెట్టకుండా భూమిలో కలియ దున్నాలని తద్వారా భూసారం పెరిగి మంచిగా ఎదుగుదల పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏడిఏ వెంకటేశ్వర్లు, మదర్ తెరిసా ప్రతినిధి రాజు, రైతు ఉత్పత్తిదారుల చైర్మన్లు, డైరెక్టర్లు బాలశౌరి, ఆంజనేయులు, గోపాల్, నరసింహ, విజయ్, భాస్కర్, అశోక్ రెడ్డి, ప్రియాంక, నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

